Website: www.subhatelangana.in
ఆదివారం
28 జూలై 2024
ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్
సంపుటి : 8
సంచిక : 84
పేజీలు : 6
వెల : 3/-
RNI-TELTEL/2017/72695
# శుభ తెలంగాణ
మేడ్చల్
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar

# స్మార్ట్ మీటర్లు పెట్టక తప్పదు

## లేదంటే డిస్కంలపై కేంద్రం చర్యలు.. విద్యుత్తు శాఖకు విధిలేని పరిస్థితి



- 2017లోనే బీఆర్ఎస్ ఒప్పందం.. 'ఉదయ్'లో చేరటంతోనే ముప్పు
- అవును.. మాకు ప్రధాని పెద్దన్నే.. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- ఉదయ్ స్కీంకు బాయికాడి మీటర్లకు లింకెట్ల పెడతరు?
- 2017 నాటి ఉదయ్ స్కీమ్‌తో 2021 నాటి విద్యుత్తు మీటర్ల ఏర్పాటు
- అంశం కలిపి సభను తప్పుదోవ పట్టిస్తున్నారు: హరీశ్‌రావు

హైదరాబాద్, శుభ తెలంగాణ


విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు పెట్టక తప్పని పరిస్థితి ఏర్పడిందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వం జెన్‌కో, ట్రాన్స్‌కోలపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. శనివారం శాసనసభలో విద్యుత్ మీటర్ల అంశంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ%ఔ% 'తెలంగాణ ప్రభుత్వం ఒకవేళ ఈ ఒప్పందాలను అమలు చేయకపోతే, స్మార్ట్ మీటర్లు బిగించకపోతే అగ్రిమెంట్‌ను ఉల్లంఘించామని కేంద్ర ప్రభుత్వం డిస్కంలపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇప్పుడు మెడమీద కత్తి వేలాడుతున్నది. ఈ ఒప్పందాలు రాష్ట్రానికి గుదిబండగా మారాయి. తెలంగాణ ప్రభుత్వానికి, విద్యుత్‌శాఖకు విధిలేని పరిస్థితి ఏర్పడింది. విధిలేని పరిస్థితుల్లోనే వినియోగదారులకు స్మార్ట్‌మీటర్లు పెట్టక తప్పని పరిస్థితి ప్రభుత్వానికి ఏర్పడింది' అని స్పష్టం - మిగతా3లో



## ఇద్దరు కేంద్రమంత్రులున్నా.. రాష్ట్రానికి లేని ఉపయోగం

హైదరాబాద్, శుభ తెలంగాణ

కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులు అయినా రాష్ట్రానికి ఏమాత్రం ఉపయోగం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెచ్చి కిషన్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.. సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఏం తెచ్చారని ప్రశ్నించారు. కేంద్ర పర్యాటక మంత్రిగా నగరానికి చేసిందేమీ లేదని విమర్శించారు. అయినా ఎలాంటి సహకారం లేదని విమర్శించారు. గంగా ప్రక్షాళనకు బడ్జెట్ కేటాయించిన కేంద్రం.. మూసీ అభివృద్ధికి మాత్రం ఎందుకు ఇవ్వదని నిలదీశారు. కారణం లేకుండానే కేసీఆర్ నీతి అయోగ్ సమావేశానికి వెళ్లలేదని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, దానికి - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు

- ఐఎస్ఐ భారీ కుట్ర!
- పవిత్ర యాత్రలో విధ్వంసం సృష్టించేందుకు పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలకు సమాచారం
- తీర్థయాత్ర సమయంలో సామాన్య పౌరులే టార్గెట్‌గా ఉగ్రదాడికి ప్లాన్
- పంజాబ్, దేశ రాజధాని ఢిల్లీలోని బీజేపీ నాయకులు, హిందువులను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించేందుకు ఐఎస్ఐ ప్రణాళిక


2



## నీతి ఆయోగ్ కీలక భేటీకి నితీశ్ కుమార్ డుమ్మా

- మరోసారి చర్చనీయాంశంగా సీఎం వ్యవహారశైలి
- ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్
- ఈ భేటీకి బీహార్ తరఫున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరు
- అయితే, మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ కీలక భేటీకి సీఎం నితీశ్ హాజరుకాకపోవడంపై దేశ రాజకీయాల్లో అప్పుడే చర్చ మొదలైంది
- తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది

2



## ఉక్రెయిన్ పర్యటనకు మోదీ రెడీ?

- వచ్చే నెలలో ఆయన కీవ్ పర్యటనకు వెళ్లనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.
- ఈనెల ఆరంభంలో రష్యాలో రెండు రోజులు పర్యటించిన మోదీ

2

# టార్గెట్ 2026

- గ్రేటర్‌పై కాంగ్రెస్ గురి...
- గతంలో ఎన్నడూ లేని విధంగా మహానగరాభివృద్ధికి సర్కారు వరాల జల్లు
- సమైక్య పాలనతో పాటు 2014 తర్వాత ప్రత్యేక పాలనలోనూ ఈ స్థాయిలో నిధులు కేటాయించిన దాఖలాల్లేవు




హైదరాబాద్, శుభ తెలంగాణ

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ కి తెరదీసిందా? అన్న ప్రశ్నకు రాష్ట్ర బడ్జెట్‌లో చేసిన కేటాయింపులే అవునని సమాధానం చెబుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మహానగరాభివృద్ధికి సర్కారు వరాల జల్లు కురిపించింది. సమైక్య పాలనతో పాటు 2014 తర్వాత ప్రత్యేక పాలనలోనూ ఈ స్థాయిలో నిధులు కేటాయించిన దాఖలాల్లేవు. పైగా గ్రేటర్ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే జీహెచ్‌ఎంసీ, - మిగతా3లో



## సర్కారు దవాఖానలకు రోగుల తాకిడి

- ఎంజీఎంలో అందుబాటులో లేని ప్రత్యేక ఫీవర్ వార్డు
- ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ఆస్పత్రుల కిటకిట
- దవాఖానల్లో మందుల కొరత

రంగల్ చౌరస్తా/ములుగు/మహబూబాబాద్, శుభ తెలంగాణ

సుమారు 10 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, సీజనల్ వ్యాధులతో ప్రజలు రోగాల బారిన పడి సర్కారు దవాఖానలకు పోటెత్తుతున్నారు. వైరల్, సీజనల్ వ్యాధులతో వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. వాతావరణ మార్పులతో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారు తీవ్ర అస్వస్థతకు గురై దవాఖానకు వస్తున్నారు. దీంతో దవాఖానలోని వార్డులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం దవాఖానలో 56 మంది డెంగీ లక్షణాలతో, మరో 52 మంది వైరల్ ఫీవర్ (విషజ్వరం)తో, ఇద్దరు మలేరియాతో చికిత్స పొందుతున్నట్టు వైద్యాధికారులు తెలిపారు. గతంలో విషజ్వరాలు ప్రబలడంతో బాధితులకు మెరుగైన చికిత్సను అందించడానికి కార్డియాలజీ విభాగానికి ఆనుకొని ఫీవర్ వార్డును ఏర్పాటు చేశారు. ప్రత్యేక వార్డు ఏర్పాటుతో రోగులకు సైతం మెరుగైన సేవలు అందాయి. ప్రస్తుతం ఎంజీఎంలో వందకు పైగా కేసులు నమోదవుతున్నా ప్రత్యేక వార్డుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ములుగు జిల్లాలో ప్రభుత్వ దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానతోపాటు ఏటూరునాగారం, - మిగతా3లో

## ఘోర రోడ్డు ప్రమాదం..




- అదుపుతప్పి లోయలోపడ్డ టాటా సుమో..
- ఒకే కుటుంబంలోని 8 మంది దుర్మరణం..
- మృతుల్లో ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు, ఐదుగురు చిన్నారులు

2



## మావోయిస్టుల కోసం జల్లెడ

హైదరాబాద్, శుభ తెలంగాణ


ఒకవైపు ఎన్‌కౌంటర్ల పరంపర కొనసాగుతుంటే.. మరోవైపు తెలంగాణ చత్తీస్‌గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో హై అలెర్ట్ కొనసాగుతోంది. మావోయిస్టుల ను మట్టుబెట్టేందుకు పోలీస్ బలగాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే జూలై 28 నుండి మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్కరణ వారోత్స వాల నేపథ్యంలో మళ్లీ టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు ముం దస్తుగా అప్ర మత్తం అయ్యారు. జూలై 28 నుండి ఆగష్టు 3వ తేదీ వరకు జరుగనున్న మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీలో హై అలర్ట్ కొనసాగుతోంది. ఒకవైపు పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తుంటే, మరో వైపు మావోయిస్టులు లేఖలు విడుదల - మిగతా3లో

# అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు

**జమ్మూ:** పవిత్ర అమర్‌నాథ్ యాత్రకు ఉగ్ర ముప్పు పొంచి ఉందా. అంటే అవుననే అంటున్నాయి నిఘా వర్గాలు. పవిత్ర యాత్రలో విధ్వంసం సృష్టించేందుకు పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలకు శుక్రవారం సమాచారం అందింది. ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థ బబ్బర్ ఖల్సా సహకారంతో ఐఎస్ఐ ఈ కుట్రకు తెరతీసినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. తీర్థయాత్ర సమయంలో సామాన్య పౌరులే టార్గెట్‌గా ఉగ్రదాడికి ప్లాన్ వేసినట్లు దర్యాప్తులో తేలింది. పంజాబ్, దేశ రాజధాని ఢిల్లీలోని బీజేపీ నాయకులు, హిందువులను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టించేందుకు ఐఎస్ఐ ప్రణాళిక రచించినట్లు సదరు వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. పంజాబ్ గ్యాంగ్‌స్టర్‌లు, రాడికల్ గ్రూపులు ఈ దాడి కోసం ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపినట్లు అధికారులు చెబుతున్నారు.

**కశ్మీర్‌లోకి చొరబడ్డ ఉగ్రవాదులు?**

దేశంలోని వివిధ ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించడానికి పాకిస్థాన్ నుంచి ఏడుగురు ఉగ్రవాదులు కశ్మీర్‌లోని ప్రవేశించారని ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ క్రమంలోనే పఠాన్‌కోట్ సమీపంలోని ఓ గ్రామంలో అధునాతన ఆయుధాలతో అనుమానిత ఉగ్రవాదుల కదలికలను గుర్తించాయి. జమ్మూ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా భద్రతా బలగాలపై జరుగుతున్న దాడుల వెనుక పాకిస్థాన్ కుట్ర ఉన్నట్లు సైనికులు అనుమానిస్తున్నారు. అధికారులు అప్రమత్తమై ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ఉగ్ర కుట్రల హెచ్చరికల నేపథ్యంలో



అప్రమత్తమైన భారత బలగాలు అమర్‌నాథ్ యాత్రకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో అమర్‌నాథ్ గుహల్లో సహజసిద్ధంగా ఏర్పడే మంచు లింగాన్ని దర్శించుకునేందుకు ఏటా దేశ నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ఈ ఏడాది జూన్ 29న యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4 లక్షలకుపైగా భక్తులు దేశ విదేశాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఈ ముగ్గురు ఉగ్రవాదుల ఆచూకీ చెబితే రూ.5 లక్షల చొప్పున రివార్డు

**శ్రీనగర్:** జమ్మూ ప్రాంతంలోని దోడా జిల్లాలో జూన్ నుంచి పలు ఉగ్రవాద ఘటనలు చోటుచేసుకోవడం, కొండప్రాంతం జిల్లాలో తిరిగి తీవ్రవాదాన్ని పునరుద్ధరించేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేస్తున్న దుష్పన్నాగాలపై జమ్మూ కశ్మీర్ పోలీసులు మరింత అప్రమత్తమయ్యాయి. టెర్రరిజంపై కొరడా ఝుళిపిస్తూ ముగ్గురు ఉగ్రవాదుల స్కెచ్‌లను శనివారంనాడు విడుదల చేశారు. వీరి ఆచూకి చెప్పిన వారికి రూ.5 లక్షల చొప్పున రివార్డును ప్రకటించారు. ఈ ఉగ్రవాదులు దోడా, దెస్సా ప్రాంతంలోని కొండ ప్రాంతాల్లో సంచరిస్తూ ఇటీవల దెస్సాలోని ఉరర్ బగి ప్రాంతంలో జరిగిన ఉగ్రఘటనల్లో కీలక పాత్ర పోషించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

**సమాచారం ఇలా ఇవ్వండి...**

ముగ్గురు ఉగ్రవాదుల కదలికలపై సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని జమ్మూకశ్మీర్ పోలీసులు (దోడా జిల్లా) కోరారు. సమాచారం ఇచ్చిన వారి



వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమాచారం ఇవ్వాల్సిన ఫోన్ నెంబర్లను కూడా పోలీసులు ప్రకటించారు.

-ఎస్ఎస్‌పి దోడా-9541904201
-ఎస్పీ హెచ్‌క్యూఆర్ఎస్ దోడా-9797649362, 9541904202
-ఎస్పీ ఓపీఎస్ దోడా-9541904203
-డీవైఎస్పీ డర్ దోడా-9541904205
-డీవై.ఎస్పీ హెచ్‌క్యూఆర్ఎస్ దోడా-9541904207
-ఎస్‌హెచ్‌ఓ పీఎస్ దోడా-808238906
-ఐసీ పీపీ బగ్లా భారత్ - 7051484314,9541904249

-పీసీఆర్ దోడా-01996233530, 7298923100, 9469365174,9103317361

**పాక్ కుట్ర భగ్నం.. సైనికుడి మృతి**

కాగా, జమ్మూ కశ్మీర్‌లోని కుప్వారా జిల్లా కమ్‌కారీ సెక్టార్‌లో పాకిస్థాన్ 'బోర్డర్ యాక్షన్ టీమ్' (%దీూు%) జరిపిన దాడిని భారత సైన్యం శనివారం భగ్నం చేసింది. ఇదే సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ సైనికుడు వీరమరణం చెందగా, కెప్టెన్‌తో సహా మరో నలుగురు ఆర్మీ సిబ్బంది గాయపడ్డారు. పాకిస్థాన్ చొరబాటుదారుని భారత బలగాలు మట్టుబెట్టాయి.

# నీతి ఆయోగ్ కీలక భేటీకి నితీశ్ కుమార్ డుమ్మా

జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ ఇవాళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో నీతి ఆయోగ్ మీటింగ్ జరుగుతోంది. ఇవాళ ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు. అయితే, వికసిత్ భారత్ - 2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరఫున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. అయితే, మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ కీలక భేటీకి సీఎం నితీశ్ హాజరుకాకపోవడంపై దేశ రాజకీయాల్లో అప్పుడే చర్చ మొదలైంది. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా



తెలుస్తోంది.

**నీతి ఆయోగ్ మీటింగ్ నుంచి వాకౌట్ చేసిన పశ్చిమబెంగాల్ సీఎం**

ఈ సమావేశంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో బెంగాల్‌కు కేంద్ర నిధులు నిరాకరించిన అంశాన్ని ప్రస్తావించగా.. తన మైక్‌ను మ్యూట్ చేసినట్లు దీదీ ఆరోపించారు. ఐదు నిమిషాలకు మించి మాట్లాడేందుకు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే భేటీ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. 'నాకు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని సమావేశంలో ప్రస్తావించాను. అంతే నామైక్‌ను మ్యూట్ చేసేశారు. నాకంటే ముందు చాలా మంది మాట్లాడారు. వారికి 20 నిమిషాలు సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు మాత్రం 5 నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. ఇందుకు నిరసనగా నేను సమావేశం నుంచి బయటకు వచ్చేశాను. విపక్షాల నుంచి నేను ఒక్కదాన్నే ఈ సమావేశంలో పాల్గొన్నప్పటికీ నన్ను మాట్లాడనివ్వకపోవడం అవమానకరం' అని సమావేశం నుంచి బయటకు వచ్చిన అనంతరం దీదీ విలేకరులతో అన్నారు.

**విపక్ష పాలిత రాష్ట్రాల సీఎంలు గైర్హాజరు**

ఇక ఈ భేటీని విపక్ష పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు బాయ్‌కాట్ చేశారు ఇటీవలే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష చూపిందని ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాలపై మోదీ సర్కార్ నిర్లక్ష్యం వహించిందని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బడ్జెట్ కేటాయింపుల తీరుకు నిరసనగా నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశాన్ని పలువురు సీఎంలు బహిష్కరించారు. వీరిలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు ఎంకే స్టాలిన్, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, భగవంత్ మాన్, సుఖ్‌విందర్ సింగ్ సుఖు ఉన్నారు. జార?ండ్ సీఎం హేమంత్ సొరేన్ కూడా భేటీకి గైర్హాజరయ్యే అవకాశం ఉన్నదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. తాను నీతి ఆయోగ్ భేటీకి హాజరు కాలేనని కేరళ సీఎం విజయన్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు.

# ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్' పనితీరు అమోఘం

రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసిన సుదర్శన్ ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థ పనితీరు అమోఘం అనిపిస్తోంది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) కసరత్తులో ఎస్-400 భారీ విజయాన్ని నమోదు చేసింది. శత్రువు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ప్యాకేజీలో ఏకంగా 80 శాతం విమానాలను కూల్చివేసింది. ప్యాకేజీలోని మిగతా విమానాలను సైతం విజయవంతంగా వెనక్కి తరిమికొట్టింది. మొత్తంగా శత్రువు తన మిషన్లను నిలిపివేసేలా ఎస్-400 సమర్థవంతంగా పనిచేసింది. తన అమ్ములపొదిలోని లాంగ్-రేంజ్ ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్‌ను మోహరించి ఈ ప్రయోగాన్ని చేపట్టినట్టు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వర్గాలు వెల్లడించాయి. వాయు సేనలో ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్ సంపూర్ణ ఏకీకరణను చాటిచెప్పడమే లక్ష్యంగా ఎయిర్‌ఫోర్స్ ఈ కసరత్తు నిర్వహించినట్టు సంబంధిత వర్గాలు వివరించాయి. ఎస్-400 ఆయుధ వ్యవస్థ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు నిజమైన యుద్ధ విమానాలను ఉపయోగించినట్టు



పేర్కొన్నాయి. ఈ కసరత్తుతో ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్ భారత వైమానిక దళ వ్యవస్థతో సంపూర్ణంగా ఏకీకృతం అయింది. ఇప్పటికే మూడు ఎస్-400 స్క్వాడ్రన్లు వాయు సేనలో భాగమవ్వగా.. 2026లో మరో రెండు రష్యా నుంచి భారత్‌కు అందుతాయని అంచనాగా ఉంది. ఎస్-400 సిస్టమ్‌ల సరఫరాను వేగవంతం చేయాలని ఇటీవల కూడా రష్యాను భారత్ కోరింది. కాగా ఎస్-400 ఐదు స్క్వాడ్రన్‌ల కొనుగోలుకు రష్యాతో భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం విలువ ఏకంగా రూ.35,000 కోట్లకు పైమాటే. ఈ మేరకు ఇరుదేశాలు సంతకాలు చేశాయి. ఇటీవలే స్వదేశీ ఎంఆర్-ఎస్ఏఎం, ఆకాశ్ క్షిపణి వ్యవస్థలతో పాటు ఇజ్రాయెల్ తయారీ స్పైడర్ క్విక్ రియాక్షన్ సర్ఫేస్-టు-ఎయిర్ క్షిపణ వ్యవస్థలను సమకూర్చుకున్న భారత వాయు సేన.. ఎస్-400 కూడా పూర్తి స్థాయిలో చేరితే ఒక గేమ్ ఛేంజర్‌లా మారడం ఖాయమని విశ్వసిస్తోంది. కాగా ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిసైల్ సిస్టమ్‌ను ప్రస్తుతం 'సుదర్శన్'గా పిలుస్తున్నారు. శ్రీకృష్ణ భగవానుడి చేతిలోని 'సుదర్శన చక్రం' స్ఫురించేలా ఈ పేరు పెట్టారు.

## నీతి ఆయోగ్ 'విఫలమైన ఆలోచన' ఆర్జేడీ నేత మనోజ్ ఝా




**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వానికి చెందిన పబ్లిక్ పాలసీ సంస్థ 'నీతి ఆయోగ్' విఫలమైన ఆలోచన' అని బీహార్‌కు చెందిన ఆర్జేడీ నేత మనోజ్ ఝా విమర్శించారు. ఒక నిర్దిష్ట లక్ష్యం కోసం ఏర్పడిన ఈ సంస్థ ఖచ్చితంగా ఏమీ సాధించలేదని అన్నారు. శనివారం ఏఎన్ఐ వార్త సంస్థతో మనోజ్ ఝా మాట్లాడారు. 'నీతి ఆయోగ్ అంటే ఏమిటి? ఇది ఒక నిర్దిష్ట వార్షిక విధానం కోసం ఏర్పడిన సంస్థ. దాని నుంచి ఏమి సాధించాం? ఖచ్చితంగా ఏమీ లేదు' అని అన్నారు. కాగా, ప్లానింగ్ కమిషన్‌తో సమస్య ఏమిటి? అని మనోజ్ ఝా ప్రశ్నించారు. నెహ్రూ కాలం నాటి ప్లానింగ్ కమిషన్ స్థానంలో నీతి ఆయోగ్ ఏర్పడిందని తెలిపారు. అయితే నెహ్రూ కాలం నాటి అనేక విధానాలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్నదని విమర్శించారు. 'నీతి ఆయోగ్ ఒక వైఫల్యం. విఫలమైన ఆలోచన. బీజేపీకి 240 సీట్ల తీర్పు కూడా అదే సందేశాన్ని కలిగి ఉంది. సమిష్టిని పునరుద్ధరించాలి' అని అన్నారు. మరోవైపు బీజేపీపై కూడా మనోజ్ ఝా మండిపడ్డారు. 'ఇండియా బ్లాక్ మధ్య సమన్వయం లోపించిందని బీజేపీ భావిస్తే, వారు పొరబడుతున్నారు. సమన్వయం కలిగి ఉండటం లేదా లేకపోవడం పూర్తిగా భిన్నమైన విషయం. కానీ మేమంతా ఏకతాటిపై ఉన్నాం' అని అన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం




అతివేగం ఒకే కుటుంబానికి చెందిన 8 నిండు ప్రాణాలను బలితీసుకుంది. జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చి ఓ టాటా సుమో అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఫల్టీలు కొడుతూ కిందకు పడిపోయింది. డక్సుమ్ ఏరియాలో శనివారం మధ్యాహ్నం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. కిష్టవార్ జిల్లాకు చెందిన ఒకే కుటుంబ సభ్యులు తమ గమ్యానికి చేరుకునే క్రమంలో మార్గమధ్యలో ప్రమాదం బారినపడ్డారు. టాటా సుమోలోని 8 మంది అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. మృతుల్లో ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు, ఐదుగురు చిన్నారులు ఉన్నారని పోలీసులు తెలిపారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టామన్నారు. ఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

## ఉక్రెయిన్ పర్యటనకు మోదీ రెడీ?



**న్యూఢిల్లీ:** ఉక్రెయిన్‌పై రష్యా 2022లో సైనిక చర్యకు దిగిన తర్వాత తొలిసారి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్‌లో పర్యటనకు సిద్ధమవుతున్నారు. వచ్చే నెలలో ఆయన కీవ్ పర్యటనకు వెళ్లనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈనెల ఆరంభంలో మోదీ రష్యాలో రెండు రోజులు పర్యటించారు. ఉక్రెయిన్ జాతీయ దీనోత్సవం ఆగస్టు 24న జరుగనున్నందున దాదాపు ఆ సమయానికి కాస్త అటూఇటూగా కీవ్‌లో మోదీ పర్యటించే అవకాశం ఉందని చెబుతున్నారు. నరేంద్ర మోదీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడిమిర్ జెలెన్‌స్కీ ఇటీవల ఇటలీ వేదికగా జరిగిన జీ-7 శిఖరాగ సదస్సులో భాగంగా భేటీ అయ్యారు. దీనికి ముందు గత ఏడాది మేలో హీరోషిమాలో జరిగిన జీ-7 సమ్మిట్‌లోనూ ఉభయులూ కలుసుకున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు కూడా ప్రధాని మోదీ ప్రకటించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతియుత పరిష్కారానికి చర్చలు, దౌత్యమార్గమే పరిష్కారమని భారత్ మొదట్నించీ స్పష్టంగా చెబుతూ వస్తోంది. ఈ దిశగా అవసరమైన సహకారం అదించేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన మోదీకి జెలెన్‌స్కీ ఫోన్ చేసి అభినందించారు. తమ దేశంలో పర్యటించాలని కూడా కోరారు. ఈ నేపథ్యంలో ఆగస్టు ద్వితీయార్థంలో మోదీ ఉక్రెయిన్ పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా, ఉక్రెయిన్ పర్యటన తర్వాత పోలాండ్‌లో కూడా మోదీ పర్యటించనున్నట్టు తెలుస్తోంది. నాలుగు దశాబ్దాల తర్వాత పోలాండ్‌లో ఒక భారత ప్రధాని పర్యటించనుండటం కూడే మొదటిసారి అవుతుంది.

## సరైన దిశలోనే వెళుతున్నాం



ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, మనం సరైన దిశలోనే వెళుతున్నామని స్పష్టం చేశారు. వందేళ్లలో ఒకసారి వచ్చే కరోనా వంటి మహమ్మారిని కూడా మనం జయించాం అని చెప్పారు. మన ప్రజలు పూర్తి ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో ఉన్నారని తెలిపారు. అన్ని రాష్ట్రాలతో కలిసి 2047 నాటికి వికసిత భారత్ స్వప్నాన్ని సాకారం చేసుకుంటామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. వికసిత్ భారత్-2047 అనేది ప్రతి భారతీయుడి ఆశయం అని, ప్రజలతోనే నేరుగా మమేకం కావడం ద్వారా రాష్ట్రాలు దీంట్లో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ముద్ర, పీఎం విశ్వకర్మ, ఎన్ఈపీ వంటి సంస్కరణలు, నేర చట్టాల వ్యవస్థలో సంస్కరణలతో భారతీయ సమాజం, ఆర్థిక వ్యవస్థలో క్రమానుగుణ మార్పును సాధిస్తున్నామని తెలిపారు. "భారత్ యువతతో కూడిన దేశం. మన కార్యశక్తి కారణంగా భారత్ యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. మన యువతను నైపుణ్య, ఉద్యోగ కార్యశక్తిగా మలుచుకోవడంపై దృష్టి సారిద్దాం. వికసిత్ భారత్ సాకారం కావాలంటే నైపుణ్యం, పరిశోధన, ఆవిష్కరణలు, ఉద్యోగ ఆధారిత విజ్ఞానంపై అందిపుచ్చుకోవడం అవసరం. ఈ దశాబ్దం వివిధ మార్పులు, సాంకేతిక భౌగోళిక రాజకీయ రంగాలకు చెందినదే కాదు, అవకాశాలతో కూడుకున్నది కూడా. అంతర్జాతీయ పెట్టుబడులకు అనుకూలంగా మన విధానాలకు రూపకల్పన చేసేందుకు ఈ అవకాశాలను మన దేశం అందిపుచ్చుకోవాలి. భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే పురోగతికి ఇది సోపానం వంటిది" అని మోదీ వివరించారు.

# స్మార్ట్ మీటర్లు పెట్టక తప్పదు

-మొదటిపేజీ తరువాయి

చేశారు. విద్యుత్ మీటర్లపై 2017 జనవరి 4న కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఉదయ్ పథకంలో చేరుతూ గత ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నదని తెలిపారు. ఇందులో భాగంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద 2017 జూన్ 30లోపు, ఫీడర్ చానల్‌వద్ద, 500 యూని ట్లు వినియోగించే వినియోగదారుల వద్ద 2018 డిసెంబర్ 31 వరకు, 200 యూనిట్ల వినియోగదారుల వద్ద 2019లో స్మార్ట్‌మీటర్లు పెడతారని తాను చెప్పినట్టు తెలిపారు. ఈ సందర్భంగా నాడు జరిగిన ఒప్పందం, పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. వ్యవసాయ పంపుసెట్ల వద్ద వీళ్లు(బీఆర్ఎస్) మీటర్లు పెడతారని తాను మాట్లాడానా అని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద 100శాతం మీటర్లు పెడితే.. వీటి కింద వ్యవసాయ కనెక్షన్లు ఉండవా అని ప్రశ్నించారు. వ్యవసాయానికి విద్యుత్ వెళ్లే డిస్ట్రిబ్యూషన్ దగ్గర పెడుతున్నారని, విడివిడిగా వ్యవసాయ వినియోగదారుల వద్ద మీటర్లు పెడతలేరని తెలిపారు. ఈ ఒప్పందాన్ని తాము వ్యతిరేకించామని, తిరగబడ్డమని, 30వేల కోట్లు వదులుకున్నామని బీఆర్ఎస్ గొప్పలు చెబుతున్నదని మండిపడ్డారు.

**ప్రధాని పెద్దన్నే**

ముఖ్యమంత్రులకు ప్రధానమంత్రి పెద్దన్నలాంటి వారని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీలో ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ అన్న మాటలకు ఆయన స్పందించారు. రాష్ట్రాల్లో అభివృద్ధి కోసం కేంద్రం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. ప్రధాని మోదీ గుజరాత్, యూపీ, బీహార్‌కు ఏ



విధంగా నిధులు ఇస్తున్నారో తెలంగాణకు కూడా అదే స్థాయిలో నిధులు ఇవ్వాలని కోరినట్టు తెలిపారు. పెద్దన్న మాదిరిగా రాష్ట్రాలపై వివక్ష చూపొద్దని కోరినట్టు చెప్పారు.

**అక్బరుద్దీన్‌ని డిప్యూటీ సీఎం చేస్తా**

అక్బరుద్దీన్ ఓవైసీని డిప్యూటీ సీఎం చేస్తానని సీఎం ప్రకటించారు. కొడంగల్‌లో కాంగ్రెస్ నుం చి పోటీ చేయాలని షరతు విధించారు. నామినేషన్ పత్రంపై సంతకం చేస్తే గెలిపించుకొని వస్తానని హామీ ఇచ్చారు. దీనిపై స్పందించిన అక్బరుద్దీన్.. తాను జీవితాంతం ఎంఐఎంలోనే ఉంటానని స్పష్టం చేశారు. ఇక ఓల్డ్‌సిటీకి మెట్రో విస్తరణపై అక్బరుద్దీన్ అడిగిన మరో ప్రశ్నకు సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ%ొ% 'ఓల్డ్‌సిటీకీ మెట్రో విస్తరణ చేయాల్సిందే.. లేదంటే చర్లపల్లి, లేదా చంచల్‌గూడ జైలులో ఉండాల్సి వస్తుందని ఎల్అండ్‌టీ సంస్థకు స్పష్టం చేశాను.' అని తెలిపారు.

# సర్కారు దవాఖానలకు రోగుల తాకిడి

-మొదటిపేజీ తరువాయి

వెంకటాపురం(నూగూరు) సామాజిక వైద్యశాలల్లో బెడ్స్ నిండిపోయాయి. ములుగు దవాఖానలో ఏర్పాటు చేసిన ఐసీయూలో 10 బెడ్‌లు ఉండగా, రోజూ రోగులతో నిండిపోతున్నది. దీంతో ఐసీయూ బెడ్‌ల కోసం రోగులు ఎదురుచూడాల్సిన పరిస్థితి. వైద్యులు రాసిన అన్ని మందులు ప్రభుత్వ దవాఖానల్లో అందుబాటులో లేక ఉన్న వాటితోనే సరిపెడుతున్నారు. మరికొందరికి బయట కొనుక్కోవాలని సూచిస్తున్నారు. ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలలో మందుల కొరత తీవ్రంగా ఉంది. చిన్న పిల్లలకు ఇ చ్చే వ్యాక్సిన్‌లు కూడా తగినంతగా అం దుబాటులో లేవు. జిల్లాలోని అన్ని ప్రాథమిక కేంద్రాలు, పల్లె దవాఖానల్లో సైతం సరిపడా మందులు లేవు. దీంతో ప్రజలు ప్రైవేట్ దవాఖానలకు వెళ్తున్నారు. డాక్టర్ ఫీజుతోపాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, డాక్టర్లు రాసే మందులకు వేలాదిగా ఖర్చు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంలో కుటుం బ సభ్యులకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చవుతున్నాయి.

**మహానంది గోశాల వద్ద చిరుత సంచారం**

**ఆందోళనలో భక్తులు, స్థానికులు**

నంద్యాల జిల్లా మహానంది క్షేత్రం గోశాల వద్ద చిరుత సంచారం కలకలం సృష్టిస్తోంది. శనివారం ఉపాలయం వద్ద చిరుత రాకను గమనించిన సెక్యూరిటీ గార్డులు కేకలు వేయడంతో అకడి నుంచి సమీప అటవీప్రాంతంలోకి



పారిపోయింది. ఇటీవల చిరుత ఆరుసార్లు ఆ లయ సమీపం లోకి రావడం పట్ల భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నెల 18న పాతాళగంగ పాత మెట్ల వైపు చిరుత సంచారాన్ని గమనించిన భక్తులు ఆలయ అధికారులకు సమాచారం అం దించారు. గతంలోనూ ఇదే ప్రాంతంలో పలుమార్లు చిరుత సంచరించగా అటవీశాఖ అధికారులు డోలు శబ్దాలు చేయించడంతో పారిపోయింది. చిరుత నివాసా ల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.

# కాళేశ్వరం వెళ్లి ఏం సాధించావ్ కేటీఆర్

కరీంనగర్

కాళేశ్వరంకు పోయిన వాళ్ళందరూ నాస్తికులే అని.. అందుకే గుడి యొక్క సాంప్రదాయాలను పాటించలేదని బీఆర్ఎస్ నేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... గర్భగుడి లోపలికి వెళ్లేముందు ఎలా ఉండాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలీదా అని ప్రశ్నించారు. గర్భగుడిలోకి వెళ్లే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి వెళ్లాలని గుడి వద్ద బోర్డు ఉంటుందన్నారు. దీన్ని ధిక్కరించి బీఆర్ఎస్ నేతలను గుడిలోకి వెళ్లారని విమర్శించారు. "టెంపుల్ ముందు బోర్డు కనపడలేదా..కళ్ళు దొబ్బినాయా కేటీఆర్" అంటూ మండిపడ్డారు. అసలు కేసీఆర్ కొడుకు కేటీఆర్ దేవుడిని నమ్ముతారా.. ఆయన అతి పెద్ద నాస్తికుడు అంటూ వ్యాఖ్యలు చేశారు. గుడికి వెళ్లిన వారిలో సంగం మంది నాస్తికులే కాబట్టి అక్కడి సాంప్రదాయాలను పాటిం చలేదని మండిపడ్డారు. ఇది పూర్తి హిందూ ధర్మాన్ని అవమా నించినట్లే అని అన్నారు. తాము ఉన్నామని చెప్పుకోడానికి బీఆర్ఎస్ ఇన్ని పాట్లు పడుతోందన్నారు. కాళేశ్వరం సందర్శించి ఏం సాధించారని ప్రశ్నించారు. తప్పు జరలేదు అన్న విషయాన్ని కూడా చెప్పలేకపోయారన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. అక్కడకు వెళ్లి కేవలం దేవుడిని అవమానించడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. హిందూ సమాజానికి బీఆర్ఎస్ క్షమాపణలు చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

**కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా?**

ఎన్డీఎస్ఏకు పోలవరంపై లేని శ్రద్ధ కాళేశ్వరంపై ఎందుకన్న కేటీఆర్ వ్యాఖ్యలపై బండి మండిపాడ్డారు. కాళేశ్వరంలో తప్పు జరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా అని ప్రశ్నించారు. పోలవరానికి కాళేశ్వరంకు లింక్ ఎందుకు అని అడిగారు. పోలవరంలో తప్పు జరిగితే.. ఫిర్యాదు చెయ్యి కేటీఆర్ అని అన్నారు. కాళేశ్వరంలో కేసీఆర్ లక్ష కోట్లు తిన్నారని దుయ్యబట్టారు. అవకాశం ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కలిసినా ఆశ్చర్యపోనవసరం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ గురించి ప్రజల్లో చర్చ




లేదన్నారు. ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ను వీడుతున్నా రన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటయ్యారని... బీజేపీ ఎమ్మెల్యేలు హీరోలుగా ఫైట్ చేశారన్నారు. వికసిత్ భారత్ అజెండాగా నీగి ఆయోగ్ సమావేశం ఈరోజు జరగబోతోందని తెలిపారు. 2047 భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అన్ని రాష్ట్రాలు ఇందులో పాల్గొని సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇందులో పాల్గొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా కేంద్రాన్ని దూషించారు కాబట్టే.. తిరిగి మొహం చెల్లక నీతి ఆయోగ్ సమావేశానికి కాంగ్రెస్ హాజరుక ావడంలేదని అన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రాన్ని నష్టాన్ని చేకూరుస్తుందని కేంద్రమంత్రి వెల్లడించారు..

**తెలంగాణకు కేటాయింపులున్నాయ్...**

కొంత మంది మంత్రుల భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. విమర్శలు చేయాలి తప్ప వ్యంగ్య వ్యాఖ్యలు సరికాదని.. గత ప్రభుత్వం మాదరిగా ఇప్పటి ప్రభుత్వంలోని మంత్రులు కూడా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభవృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరు వేల కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్‌లో లక్షల మంది తెలంగాణ మహిళలకు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీపై విమర్శలు గుప్పిస్తారన్నారు. కేంద్ర సహకారాన్ని కేసీఆర్ తీసుకోలేదని.. అందుకు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని కొత్త అసెంబ్లీ సాక్షిగా మంత్రులే దుయ్యబట్టారని తెలిపారు. గత పదేళ్లుగా కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మాట్లాడలేదన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం పదిలక్షల నిధులను కేటాయించిందని వెల్లడించారు. గత ఏడాది తెలంగాణ పర్యాటనలో భాగంగా పలు జిల్లాలో అనేక అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి కేంద్రం నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఎక్కువ ధరకు కేసీఆర్ కరెంట్‌ను కొనుగోలు చేశారని మండిపడ్డారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ కూడా కేంద్రానికి సహకారం అందిస్తారా? లేక గత ప్రభుత్వం మాదిరిగానే ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్ అహంకారం ఏమాత్రం తగ్గలేదన్నారు. "గతంలో షాడో సీఎంగా ఉన్న నువ్వు.. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేసినప్పుడు సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ పెట్టాలని కేంద్రాన్ని గతంలో ఎందుకు అడగలేదు" అని ప్రశ్నించారు. నిన్నటి రాష్ట్ర బడ్జెట్‌లో సిరిసిల్ల రాష్ట్ర పరిశ్రమపై ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. తెలంగాణకు కేంద్రం ఎంతో చేసినప్పటికీ నిన్నటి అసెంబ్లీలో కేంద్రానికి వ్యతిరేకంగా శాసనసభ తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు.

## టార్గెట్ 2026

-మొదటిపేజీ తరువాయి



జలమండలి, హెచ్ఎండీఏ, హైదరాబాద్ మెట్రో రైలు వంటి ఇతరాత్ర విభాగాలు స్టేట్ బడ్జెట్ పైనే ఆశలు పెట్టుకుని పంపిన ప్రతిపాదనలకు అంతంతమాత్రంగా నిధుల కేటాయింపులు జరిగేవి. కానీ ఈ సారి సిటీలో అభివృద్ధి, మౌలిక వసతుల నిర్వహణలో కీలక పాత్ర పోషించే వివిధ విభాగాలు ఊహించని విధంగా సర్కారు నిధులు కేటాయించింది. జీహెచ్ఎంసీ మొదలుకుని జంట నగరవాసుల దాహార్తిని తీర్చే జలమండలితో పాటు గ్రేటర్ పరిధిలో ఔటర్ బయటనున్న స్థానిక సంస్థల పరిధిలో ఆస్తుల పరిరక్షణ, విపత్తుల నివారణ కోసం ఇటీవలే ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కు సైతం రూ. 200 కోట్లను సర్కారు కేటాయించింది. ఆర్థిక సంవత్సరం( 2024-25) కు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మహానగరానికి పెద్ద పీట వేసిందనే చెప్పవచ్చు.సమైక్య, ప్రత్యేక పాలనలోనూ గతంలో ఎన్నడూ లేని విధంగా సర్కారు జీహెచ్ఎంసీకి బడ్జెట్ లో తగిన ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న జీహెచ్ఎంసీకి రూ.3065 కేటాయింపులు జరపటంతో బల్ది?యాకు కాస్త ఊరట కల్గింది. వర్తమాన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీహెచ్ఎంసీకి రూ. 5 వేల కోట్లను కేటాయించాలని కావాలని అధికారులు కోరగా రూ. 3065 కేటాయించటంతో పాటు హైదరాబాద్ మహానగరంలో ప్రత్యేకంగా మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ఏకంగా రూ.10 వేల కోట్లను కూడా కేటాయించటం జీహెచ్ఎంసీ చరిత్రలోనే ఫస్ట్ టైమ్ గా చెప్పుకోవచ్చు.జీహెచ్ఎంసీకి రూ.3065, జలమండలికి రూ.3385 కోట్లు, హెచ్ఎండీఏకు రూ.500 కోట్లు, మెట్రో రైలు విస్తరణ (పాతబస్తీ)కి రూ.500 కోట్లు, ఏయిర్ పోర్టు మెట్రోరైలుకు రూ.100 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలుకు రూ. 500 కోట్లు, హైడ్రాకు రూ. 200 కోట్లు, మూసీ సుందరీకరణ కు రూ.1500 కోట్లు, జీహెచ్ఎంసీ పరిధిలో మౌలిక వసతుల మెరుగుకు రూ. 3050 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, ఎంఎంటీఎస్ కు జరిపిన రూ.50 కోట్లతో మొత్తం రూ.20 వేల కోట్లు కేటాయించిందంటే మున్ముందు హైదరాబాద్ మహానగరంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధితో పాటు ఆత్యాధునిక రవాణ వ్యవస్థ మెట్రోరైలు కూడా కొత్తగా పలు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. ఈ బడ్జెట్ లో జరిపిన కేటాయింపులతో త్వరలోనే హైడ్రా యాక్షన్ లోకి రావటంతో పాటు మూసీ సుందరీకరణ, నగరంలో మౌలిక వసతులను మెరుగుపరిచే పనులను ప్రారంభించనున్నారు.భాగ్యనగర్ జీవనది అయిన మూసీ ప్రక్షాళన, పరిరక్షణ, సుందరీకరణ కు సంబంధించిన ఆర్థికంగా లైన్ క్లియర్ అయినట్టేనని చెప్పవచ్చు. ఏళ్ల తరబడి కాలుష్య కాసారంగ మారిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణతో పాటు ఎకలాజికల్, హెరిటెజ్, మెట్రో, టూరిజం నాలుగు జోన్లుగా అభివృద్ది చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రాన్ని రూ. 10 వేల కోట్ల అభ్యర్థించినా, ఫలితం దక్కలేదు. కొత్త సర్కారు కొలువుదీరిన నాటి నుంచి మూసీపై ప్రత్యేక చొరవ చూపటంతో పాటు మూసీ సుందరీకరణ కోసం రాష్ట్ర బడ్జెట్ లో రూ.1500 కోట్లను కేటాయించి, సర్కారు చిత్తశు ద్ధిని చాటుకుందని చెప్పవచ్చు. మూసీ పరివాహాక ప్రాంతాన్ని పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ (పీపీపీ) పద్దతిలో అభివృద్ది చేయాలని భావిస్తున్న సర్కారు బడ్జెట్ లో కేటాయించిన రూ.1500 కోట్లను స్థల సేకరణ, మూసీలో కాలుష్య నివారణ కోసం వినియోగించనున్నట్లు సమాచారం.2020 డిసెంబర్ లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలను గెల్చుకుని మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు చేపట్టింది. బీఆర్ఎస్ పార్టీ తరపున బంజారాహిల్స్ డివిజన్ ను గెలుపొంది గద్వాల్ విజయలక్ష్మి మేయర్ గా 2021 ఫిబ్రవరి 11న ఎన్నికయ్యారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 11 తో ఆమె తన నాలుగేళ్ల పదవీ కాలం, అలాగే 2026 ఫిబ్రవరి లో కౌన్సిల్ పదవీకాలం ముగియనుంది. హైదరాబాద్ సిటీ అభివృద్ది కోసం బడ్జెట్ లో జరిపిన భారీ కేటాయింపులతో ఎన్నికలొచ్చే లోపు మహానగర ప్రజలకు విజుబిలిటీగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నది సర్కారు వ్యూహాంగా కన్పిస్తుంది.

## ఇద్దరు కేంద్రమంత్రులున్నా రాష్ట్రానికి లేని ఉపయోగం

-మొదటిపేజీ తరువాయి

నిరసనగానే తాము ఆ సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నామన్నారు. తమ్మిడిహెట్టి దగ్గర బ్యారేట్ కట్టకపోవడం వల్ల భారీ నష్టం జరిగిందని తెలిపారు. మేడిగడ్డ వద్ద నీరు పంప్ చేయడానికి అవకాశం లేదని ఎన్డీఎస్ఏ చెప్పిందన్నారు. బడ్జెట్ లో హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించిన సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జీహెఎంసీ, వాటర్ బోర్డు, మెట్రోలకు ప్రభుత్వం ఆర్థిక ఊతం ఇచ్చిందని చెప్పారు.

## మావోయిస్టుల కోసం జల్లెడ



-మొదటిపేజీ తరువాయి

చేసి కాకరేపుతున్నారు. దీంతో తెలంగాణ ? చత్తిస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది.ప్రతియేట నిర్వహించే కార్యక్రమంలోనే భాగంగా జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు జరిగే మావోయిస్టు పార్టీ అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని, పీడిత ప్రజలంతా ఈ ఉత్సవాలలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ నీవురుగప్పిన నిప్పులా మారింది.. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. గోదావరి తీరం వెంట పోలీసుల నిఘా ముమ్మరం చేశారు. ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, ములుగు లో ముమ్మరం తనిఖీలు కొనసాగుతున్నాయి. మరోవైపు కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టులు ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు.. గోదావరిలో ఇసుక ర్యాంపుల వద్ద ఉన్న వాహనాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాహనాలను స్థానిక పోలీస్ స్టేషనులకు తరలించారు.ఒకవైపు పోలీసుల తనిఖీలు, హై అలెర్ట్ కొనసాగుతుంటే మరోవైపు మావోయిస్టులు లేఖలు విడుదల చేసి సవాల్ విసిరారు.. మావోయిస్టు పార్టీ అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో ఉత్సవాల నేపథ్యంలో ఏం జరుగుతుందో అనే టెన్షన్ టెన్షన్ కొనసాగుతోంది.

# త్రివర్ణ పతాకపు స్ఫూర్తి చాటాలి!

డెబ్బై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో అణు పరీక్షలు, చంద్రయాన్, మంగళయాన్ వంటి ప్రయోగాల ఫలితాలతో శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెంది అగ్రదేశాలకు దీటుగా మనం ఎదిగాం. త్వరలోనే గగన్‌యాన్ ప్రయోగంతో నూతన చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నాం. క్రికెట్ ఆటతో, విన్నూతనమైన సినిమాలతో విశ్వ వేదికలపై మన సత్తాను చాటాం. కానీ మనమంతా ఆందోళన చెందుతున్నది, 145 కోట్ల జనాభా కలిగిన దేశంలో మనం సాధించిన నోబెల్ బహుమతులు, ఒలింపిక్ పతకాల సంఖ్య గురించే.. జూలై 26 నుంచి ఆగస్టు 11 వరకు త్వరలో పారిస్‌లో జరగనున్న విశ్వ క్రీడా సంగ్రామం ఒలింపిక్స్ పోటీలకు ఈ సారి మన దేశం నుంచి 117 మంది అథ్లెట్లు మనదేశ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడానికి మనందరి ఆశలు, బాధ్యతను మోస్తున్నారు. టోక్యో ఒలింపిక్స్‌లో ఏడు పతకాలు సాధించిన మనదేశం, ఈసారి డబుల్ డిజిట్ పతకాలపై ఆశలు పెట్టుకున్నాం. ఈసారి కేంద్ర ప్రభుత్వం కూడా ఒలింపిక్స్ కోసం 'టార్గెట్ ఒలింపిక్ పోడియం' పేరుతో ప్రత్యేక పథకం ప్రారంభించి నైపుణ్యం, ప్రతిభ గల యువక్రీడాకారులను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మన ఆటగాళ్లకు శిక్షణ ఇప్పించి విశ్వ సమరానికి సిద్ధం చేశారు. ఒకసారి మన ఒలింపిక్స్ పోటీలకు సంబంధించిన చరిత్రను గమనిస్తే.. అరకొర వసతులతో, ఆకలి బాధలతో బ్రిటిష్ పాలన కాలంలోనే మన జాతీయ క్రీడ హాకీలో స్వర్ణయుగం చూశాం. ప్రముఖ దిగ్గజ ఆటగాడు ధ్యాన్ చంద్ హయాంలో వరుసగా 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లో మన హాకీ టీం మూడు స్వర్ణాలు గెలిచింది. తర్వాత రాను రాను హాకీలో మనస్థాయి తగ్గింది. చివరిసారి మళ్లీ టోక్యో ఒలింపిక్స్‌లో హాకీలో కాంస్య పతకం సాధించాం. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో షూటింగ్ విభాగంలో అభినవ్ బింద్రా




స్వర్ణ పతకపు మెరుపులతో స్ఫూర్తిగా నిలిచాడు. టోక్యో ఒలింపిక్స్‌లో జావెలిన్ త్రో విభాగంలో నీరజ్ చోప్రా అథ్లెటిక్స్ చరిత్రలో తొలి పసిడి పతకాన్ని సాధించి నేటి ఆధునిక భారతయువతరానికి ఆదర్శమయ్యాడు. అలాగే మన తెలుగు అమ్మాయి పీ.వీ.సింధు బ్యాడ్మింటన్‌లో రెండు పతకాలు గెలిచి నేడు స్వర్ణ పతకమే లక్ష్యంగా పారిస్‌లో అడుగుపెట్టనుంది.

కేవలం లక్షల సంఖ్యలో జనాభా కలిగి, సరైన వసతులు లేకున్నా.. ఆకలి, నిరుద్యోగం, నిరక్షరాస్యత వంటి మహమ్మారులతో పోరాడుతున్న చిన్న చిన్న దేశాల ఆటగాళ్లు స్వర్ణాలు గెలుస్తున్నారు. జమైకా దేశం తరపున ఉస్సేన్ బోల్ట్ పరుగుపందెంలో పసిడి కాంతులతో చూపిన ప్రతిభ యావత్ ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచింది. మన విద్యావ్యవస్థలో ఆటలు అంతర్భాగం అయినప్పటికీ సరైన మైదానాలు, వసతులు లేక, సరైన ప్రోత్సాహం కాగితాలకే పరిమితం అయ్యింది. యువతరం కూడా 'ఆటలు మనకు అన్నం పెట్టవు కదా..!' అనే ధోరణిలో బతుకాటలో, ఉద్యోగవేటలో జీవితాలను నెట్టుకొస్తున్నారు. ఇక ప్రతిభ, నైపుణ్యాలను కలిగి వున్న యువతను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వాలు రాజకీయంతో ఆటలు ఆడిస్తున్నాయి. ఏదేమైనా ఆటల్లో మనదేశం రాణించాలంటే మన ఆలోచనలు, విద్యా సంస్థల దృక్పథాలు, ప్రభుత్వాల విధానాలు ఇలాంటివి చాలా మారాల్సిందే. మనమంతా మార్చుకోవాల్సిందే. ప్రతిభా నైపుణ్యాలు కలిగిన ఆటగాళ్లకు అవార్డులతో పాటు, ఆర్థిక సాయం అందించి జీవన భరోసా కలుగజేస్తే మళ్లీ మనం ఒలింపిక్స్ లాంటి పోటీల్లో అగ్రదేశాలకు దీటుగా ఎదగగలం. ఎన్ని సమస్యలు, సవాళ్లు మన ముందు ఉన్నా ఇప్పుడు మనదేశం నుంచి పారిస్‌కు వెళ్తున్న క్రీడాకారులకు మనమంతా నైతిక మద్దతు, ప్రోత్సాహం అందిద్దాం. ఈ ఒలింపిక్స్‌లో మన తెలుగు రాష్ట్రాల నుంచి 8 మంది క్రీడాకారులు పాల్గొననున్నారు. నిఖత్ జరీన్, ఆకుల శ్రీజ, ఇషా సింగ్, పీ.వీ సింధు, సాత్విక్, దండి జ్యోతిక శ్రీ, బొమ్మ దేవర ధీరజ్‌లు ఒత్తిడి అధిగమిస్తూ చివరివరకు పోరాడి తమ పతకాల వెలుగుతో మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని మనమంతా ఆశిద్దాం. రంగం ఏదైనా ఈ ప్రపంచానికి భారతదేశం దిక్సూచి కావాలి. ఆల్ ది బెస్ట్ ఇండియా.

# కమనీయ చిత్రాల సృషికర్త కొండపల్లి

చిత్రకళా ప్రపంచంలో ఆయన ఓ మహా వృక్షం. చిత్రకళకు ఎనలేని కీర్తిని ఆర్జించిన పెట్టిన అద్భుత కళాకారులు ఆయన. ఆయనే భారతీయ సాంప్రదాయ చిత్ర లేఖనంలో అద్భుతాలు సాధించిన చిత్ర లేఖకులు కొండపల్లి శేషగిరి రావు. తెలుగు చిత్రకళను అంతర్జాతీయ వేదికపై ఆవిష్కరించి, విశ్వ వ్యాపితం చేసిన గొప్ప కళాకారులు శేషగిరిరావు. కొండపల్లి శేషగిరి రావు (జనవరి 22, 1924 – జూలై 26, 2012) తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుప్రసిద్ధ చిత్రకారులైన కొడపల్లి శేషగిరి రావు 1924 జనవరి 22 న వరంగల్ జిల్లా, పెనుగొండ గ్రామంలో ఒక బ్రాహ్మణ భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి, పరిసరాల శిల్ప కళా సౌందర్యాన్ని, ఆయా దృశ్యాల నుండి స్ఫూర్తిపొంది తన మనో ఫలకంపై ముద్రించుకుని, సుదీర్ఘ, సునిశిత అధ్యయనంతో కొన్ని వందల చిత్రాలకు ఆయన జీవం పోశారు. చిన్నతనం లోనే ఆయనలోని సృజనాత్మకతను పరిశీలించిన ఆ పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ దీనదయాళ్ ఆనాడే కొండపల్లి గొప్ప కళాకారుడవుతాడని గ్రహించారు. ప్రోత్సహించారు. బెంగాల్, శాంతినికేతన్ లో చిత్రలేఖనం అభ్యసించి, జె ఎన్ టి యు ఫైన్ అర్ట్స్ కళాశాలలో అధ్యాపక వృత్తి చేపట్టారు. అయితే ఆయన చిత్రలేఖనా ప్రస్థానం అప్రతి హతంగా సాగింది. భారతీయ ఇతిహాస అంశాలను చిత్రించడంలో శేషగిరిరావు పట్టు సాధించారు. ఆయనది అందె వేసిన చేయిగా మలుచుకున్నారు.అజంతా, ఎల్లోరా గుహల చిత్రాలను (తిరిగి) గీసిన చిత్రకారుడు జలాలుద్దీన్ ద్వారా కొన్ని మెళకువలు నేర్చుకున్నారు. జైపూర్ లోని బనస్థలి విద్యాపీట్ లో "ఫ్రెస్కో" పెయింటింగ్ పద్ధతిని అభ్యసించారు. ప్రకృతి, చారిత్రక గాథలను.. కాళిదాసు అభిజ్ఞాన శాకుంతలాన్ని ఆయన సజీవ చిత్రాలుగా మలిచారు. ఆయన చిత్రాలలో శకుంతల, దమయంతి, రామాయణం వంటి పురాణాల వివిధ సన్నివేశాలు పలువురి ప్రశంసలు అందు కున్నాయి. లేపాక్షి తదితర చారిత్రక చిత్రకళా కేంద్రాలను దర్శించి, తన భావానుగుణంగా రూపు నిచ్చారు. వరూధినీ– ప్రవరా ఖ్యుడు, రాణి రుద్రమ, గణపతి దేవుడు, శకుంతల చిత్రాలను చిత్రించారు. పోతన భాగవతాన్ని 16 సార్లకు పైగా చదివి, కొండపల్లి అద్భుత సృష్టి చేశారు. చిత్రించారు. అజంతా, ఎల్లోరా, రామప్ప, రాచకొండ దేనినీ ఆయన వదల లేదు. దశాబ్దాల నాటి రంగుల్లో ఆంధ్రపత్రికలో ముఖచిత్రంగా వచ్చిన పోతన చిత్రాన్ని వందలాది తెలుగువారు ఫ్రేములు కట్టించు కున్నారంటే ఆయన ప్రతిభ స్పష్టం అవుతున్నది. ఆక్వా టెక్స్‌చర్ పెయింటింగ్‌లకు ఆయన మార్గదర్శకుడిగా చెబుతారు. ఆయన చిత్రాలను దేశ పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీ



, సాలార్ జంగ్ మ్యూజియం లలో ప్రదర్శించారు. కైరో, ఇటలీ, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, కోలాలాంపూర్, లండన్, అమెరికా, మాస్కో తదితర దేశాల్లో జరిగిన ఎగ్జిబిషన్లలో శేషగిరిరావు చిత్రాలు ప్రదర్శిత మయ్యాయి. వాషింగ్టన్ డీసీలోని భారత రాయబార కార్యాలయం, పిట్స్‌బర్గ్ వేంకటేశ్వర స్వామి ఆలయాలకు ఆయన చిత్రాలు మరింత శోభను తీసుకు వచ్చాయి. 1975లో ప్రపంచ తెలుగు మహాసభలకు ఆయన రూపొందించిన తెలుగుతల్లి పెయింటింగ్ ప్రశంసలు పొందింది. తెలుగు మహాసభల సందర్భంగా కొండపల్లి శేషగిరిరావు తెలుగు తల్లిని సాక్షాత్కరింప జేశారు. ఆ చిత్రం ఆధారంగానే తెలుగు తల్లి విగ్రహాలనూ రూపొందించారు. విశ్వామిత్రుడు వంటి ఐతిహాసిక వ్యక్తుల నుంచి, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్నాటి బ్రహ్మనాయుడు వంటి చారిత్రక వ్యక్తుల నుంచి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వరకూ తన చిత్రంలో నీరాజనం పలికారు కొండపల్లి. అన్నమయ్య, త్యాగయ్య వంటి వాగ్గేయకారులు, జానపద కళాకారులు ఆయన కళా రూపాల్లో ఒదిగి పోయారు. మహాత్మా.గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో పాటు ఎంతో మంది ప్రముఖులు ఆయన చిత్రాలను మెచ్చుకున్నారు. 1994 లో శేషగిరిరావును అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రత్యేకంగా సత్కరించారు. మ్యాక్స్ ముల్లర్ భవన్ డైరెక్టర్ పీటర్ స్విడ్జ్‌ల అభినందనలు అందుకున్నారు. 1950 నుంచి 90 వరకు ఆయన 37 వ్యాసాలు రాశారు. అవి 'చిత్ర, శిల్పకళా రామణీయకము' పేరుతో 2009లో పుస్తకంగా వెలువడ్డాయి. హైదరాబాదు, మైసూరు, మద్రాసు, ఆలిండియా ఆర్ట్ ఎగ్జిబిషన్స్, కోల్‌కతా అకాడమీ ఆఫ్ ఫైనార్ట్, ఏపీ లలిత కళా అకాడమీ అవార్డులను అందుకున్నారు. భారత దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొన్న అరవై వసంతాల తరువాత ప్రభుత్వం, జులై 2005 లో శేషగిరి రావును "స్వాతంత్ర సమర యోధుడిగా" గుర్తించి 3,000 రూపాయల వేతనం అందించింది. కేంద్ర మానవ వనరుల శాఖ పక్షాన 1988లో ఎమిరిటస్ ఫెలోషిప్‌ను, తెలుగు యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్‌ను ఆయనకు అందజేశారు. 1993 లో రాజీవ్ రత్న ఎవార్డు పొందేరు. 1996 లో శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది. ప్రతిష్ఠాత్మక హంస అవార్డును కూడా ఆయన అందుకున్నారు.

## రైతు 'పంట' పండించిన బడ్జెట్!

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి బడ్జెట్‌లో రైతుకు, వ్యవసాయానికి పట్టం కట్టింది. కొత్త సంక్షేమ పథకాలు ఏవీ లేవని బడ్జెట్‌పై చర్చలో కేసీఆర్ విమర్శలు గుప్పించినప్పటికీ ఇది రైతు పంట పండించనున్న బడ్జెట్‌గా చెప్పాలి.వ్యవసాయశాఖకు భారీగా రూ.72,659 కోట్లు కేటాయించగా, రూ.2లక్షల రుణమాఫీ కోసం రూ.31వేల కోట్లను అదనంగా కేటాయించారు. తొలిసారిగా రైతు కూలీలకు కూడా పట్టాలతో సంబంధం లేకుండా ఏడాదికి 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పడం ముదావహం. అలాగే రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లను కేటాయించి మంత్రి నివ్వెరపరిచారు. సంక్షేమానికి రూ.40 వేల కోట్లు కేటాయించారు. దీంతో అప్పుల చెల్లింపుతో పాటు ప్రజా ప్రయోజనాలకు కూడా భారీగా వ్యయం చేయనున్నట్లు రాష్ట్ర బడ్జెట్ పేర్కొంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మొత్తం బడ్జెట్ వాల్యూ 2,91,159 లక్షల కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు, మూలధనం వ్యయం రూ.33,487 కోట్లుగా ఉంది. ఈ క్రమంలో వ్యవసాయశాఖకు భారీగా రూ.72,659 కోట్లు, సంక్షేమానికి రూ.40 వేల కోట్లు, సాగునీటి రంగానికి రూ.26 వేల కోట్లు కేటాయించారు. ఇవే కాకుండా పంచాయతీరాజ్ శాఖకు రూ.29, 816 కోట్లు, విద్యాశాఖకు రూ.21,292 కోట్లు, వైద్యారోగ్య శాఖకు రూ.11, 468 కోట్లు. ఎస్టీ సంక్షేమానికి రూ.17,056 కోట్లు. ఎస్సీ సంక్షేమానికి రూ. 33,124 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.9200 కోట్లు, ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,410 కోట్లు, మొత్తం హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు రూ.1500 కోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసింది. మొత్తం రూ.72,659 కోట్లను రైతాంగానికి కేటాయించింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఆ నిధులను వినియోగించనుంది. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యానవన పంటలు, ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే రుణమాఫీ తొలివిడతలో లక్ష వరకు రుణాలు ఉన్న అన్నదాతల అకౌంట్లలో నగదు జమ చేసిన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15లోపు 2 లక్షల మేర రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేసింది. అలాగే తాము ఇస్తానన్న 15 వేల రైతు భరోసా పథకాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించింది. ఈ పథకానికి మార్గదర్శకాలు ఎలా ఉండాలనేది ఈ బడ్జెట్ సమావేశాల్లోనే.. చర్చించి తుది నిర్ణయం తీసుకుని అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో చివరి రైతు వరకు సంక్షేమ ఫలాలు అందలనేదే సర్కార్ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఆర్థిక భద్రత కరువై పని దొరకని రోజుల్లో రైతు కూలీలు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టాలు ఉన్న రైతులకే భరోసా నిచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలు లేని పేద రైతులను గాలికొదిలేసింది. వారందరినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొత్త పథకానికి శ్రీకారం చుట్టబోతోంది.

## కోకాపేట మెట్రో రెట్టింపు వ్యయం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణం ప్రతిపాదనలను ప్రభుత్వం సవరించింది. పాత వాటి స్థానంలొ కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. మునుపటి ప్రాతిపాదనల్లో భాగంగా 5 కారిడార్లలో 70 కిలో మీటర్ల మేర నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. తాజా సవరింపుతో అది 78.4 కిలో మీటర్లకు చేరుకుంది. అంచనా వ్యయం కూడా పెరిగి రూ. 24, 042 కోట్లకు చేరుకుంది.హైదరాబాద్ మెట్రో రెండో దశ దూరం, అంచనా వ్యాయాలు పెరిగాయి. రాయదుర్గం నుంచి విప్రో కూడలి , ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లోని యూఎస్ కాన్సులేట్ వరకు 8 కిలోమీటర్ల మార్గాన్ని మొదట ప్రాతిపాదించారు. దీన్ని కోకాపేట్ నియోపోలీస్ వరకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇక్కడ 3.3 కిలో మీటర్లకు పైగా దూరం పెరిగింది. ఈ కారణంగా అంచనాలు భారీగా పెరిగాయి. మెట్రో డిపో కూడా అక్కడే ఏర్పాటు చేసేందుకు అనువైన భూముల కోసం అధికారులు కొద్ది రోజుల క్రిందట పరిశీలించారు.మరో వైపు కంగా 10 వేల కోట్ల రూపాయలను కేటాయించడంతో నగరవాసులు హ్యాపీగా ఫీలవుతున్నారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు ఫుల్‌స్టాప్ పడుతుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ స్థాయిలో నిధులు ఎప్పుడూ కేటాయించలేదన్నది ప్రజల మాట.ఇందుకు కారణాలు లేకపోలేదు. హైదరాబాద్ సిటీలో ప్రతీ ఏడాది జనాభా పెరుగుతోంది అందుకు తగ్గట్టుగా సదుపాయాలు లేవన్నది పాలకపక్షం మాట. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని నిధులు కేటాయించామని చెబుతోంది. వచ్చే ఏడాది జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. నిధుల కేటాయింపు అధికార పార్టీ కలిసి వస్తుందన్నది నేతల మాట.రెండోవైపు తెలంగాణలో జనాభా పెరుగుదలను పరిశీలిస్తే.. మిగతా జిల్లాల కంటే హైదరాబాద్ సిటీలో జనాభా క్రమంగా పెరుగుతోంది. 2026లో నియోజక వర్గాల పునర్విభజన ఉంది. ప్రస్తుతమున్న 119 సీట్ల నుంచి 150కి పైగా పెరిగే ఛాన్స్ ఉందని అంటున్నారు. సీట్ల పెంపు కూడా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉంటుందని సమాచారం. అది జరిగితే పాలక పక్షానికి తిరుగులేదని అంటున్నారు.గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి కంటే బాగా చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా అధికారులు చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిని ఓఆర్ఆర్ వరకు విస్తరించాలని ఆలోచన చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ నేపథ్యంలో పాలకపక్షం భారీ ఎత్తున నిధులను బడ్జెట్‌లో కేటాయించినట్టు చెబుతున్నారు. రాబోయే మూడేళ్లు ఈ విధంగా కేటాయింపులు ఉంటాయన్నది అధికారులు చెబుతున్నమాట. రానున్న రోజుల్లో హైదరాబాద్‌కు మహర్దశ పట్టడం ఖాయం.

## అందుబాటులోకి మరో 10 వేల సీట్లు

**హైదరాబాద్ :** ఇంజినీరింగ్ చేసే విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో కొత్తగా మరో 9 వేల బీటెక్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తుంది. ఈ మేరకు ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది రెండో విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం కాగా, 27, 28 తేదీలలో వెబ్ ఆప్షన్ల ప్రక్రియ జరగనుంది. ఈ నేపథ్యంలో పెంచనున్న సీట్లు నేడు లేదా రేపు అందుబాటులోకి రానున్నాయి. ఈ రెండు రోజుల్లోనే కొత్త సీట్లకు విద్యాశాఖ అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.రాష్ట్రంలో డిమాండ్ లేని బ్రాంచీల స్థానలంలో సీఎస్ఈ, ఇతర బ్రాంచీల ద్వారా సుమారు 7వేల సీట్లతో అదనంగా 20వేల 500 కొత్త సీట్లు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు విద్యాశాఖ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే కొత్త సీట్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏఐసీటీఈ సైతం ఆమోదం తెలిపింది.రాష్ట్ర ప్రభుత్వం తొలివిడత కౌన్సెలింగ్ లో సుమారు 2,600 సీట్లకు అనుమతి ఇచ్చింది. అయితే రెండో విడత కౌన్సెలింగ్ కు సుమారు 9వేల వరకు మంజూరు చేసేందుకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం కసరత్తు పూర్తి చేశారు. దాదాపు సగం సీట్లకు కోత విధించిందని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయి.తొలి విడత కౌన్సెలింగ్ లో 75,200 మందికి ఇంజినీరింగ్ సీట్లు లభించాయి. వీరంతా ఇప్పటికే ట్యూషన్ ఫీజు చెల్లంచడంతోపాటు ఆన్ లైన్ లో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలి. ఇప్పటికే గడువు ముగిసింది. అయితే కేవలం 55వేల మంది విద్యార్థులు మాత్రమే రిపోర్టు చేయగా.. మిగతా

## 15 తర్వాత లిక్కర్ రేట్లు పెంపు

**నల్గొండ :** ఈ దేశంలో మందు బాబులకు మించిన దేశభక్తులు ఉన్నారా అని ఓ సినిమాలో ఓ పాత్ర అడుగుతుంది. ప్రభుత్వాన్ని నడిపేది కేవలం మందు బాబులే అని అర్థం వచ్చేలా అతని స్పీచ్ ఉంటుంది. వినడానికి అతిశయోక్తి గా అనిపించినా..ప్రస్తుత ప్రభుత్వాలకు మందు బాబులే ఆదాయ మార్గాలుగా కనిపిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, హామీలు నెరవేర్చాలంటే తప్పనిసరిగా ఆదాయం పెంచుకోవాలి. ఇప్పటికిప్పుడు ధరలు పెంచినా జనం నుంచి తీవ్ర ఆగ్రహం వస్తుంది. అందుకే ప్రత్యామ్నాయ మార్గం ఏదైనా ఉందంటే అది లిక్కర్ రేట్లు పెంచడం ఒక్కటే మార్గం. తెలంగాణ సర్కార్ ఇప్పుడు అదే దిశగా ఆలోచిస్తోంది. ఆగస్టు 15 తర్వాత లిక్కర్ రేట్లు రెట్టింపు చేసి ఆదాయాన్ని భారీగా సమకూర్చుకోవాలని రేవంత్ సర్కార్ ఆలోచిస్తోంది.ఈ సంవత్సరం లిక్కర్ అమ్మకాల ద్వారా రూ.40 వేల కోట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు అధికారులు. గత ఏడాది మద్యం అమ్మకాల ద్వారా రూ.36,493 కోట్ల మేరకు ఆదాయం వచ్చింది. గత ఆర్థిక సంవత్సరంలో వరుస ఎన్నికలు ఉండటంతో మద్యం అమ్మకాలకు కలిసొచ్చింది. ఎన్నికలలో మద్యం ఏరులై పారింది. రాజకీయ నాయకులు డబ్బుకు లెక్క చేయక అటు కార్యకర్తలు, ఇటు ఓటర్లకు మద్యం వాళ్ల సొంత డబ్బులు ఖర్చుపెట్టి ఉచితంగా అందించడంతో మద్యం అమ్మకాలు జోరందుకున్నాయి.అయితే ఈ ఏడాది కూడా పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మద్యం అమ్మకాలు బాగానే ఉంటాయని అంచనాలు ఉన్నాయి. కల్తీ మద్యం పైనా ప్రభుత్వం దృష్టిపెట్టింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చీప్ లిక్కర్ ను అదుపుచేస్తేనే సత్ఫలితాలు వస్తాయని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. మద్యం ధరలు 20 శాతం పెంచితే బాగుంటుందని భావిస్తోంది ప్రభుత్వం.

## ఖమ్మంలో హైటెక్ వ్యభిచారం...

**ఖమ్మం :** త్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అరచేతిలో ప్రపంచాన్ని ఆవిష్కృతం చేసింది. ఖండాంతరాల ఆవతల జరిగిన ఉదంతాలనూ క్షణాల్లో వీక్షించగలిగే నైపుణ్యం ఇప్పుడు అందరికీ అందివచ్చింది. అయితే ఇది కొత్త పుంతలు తొక్కుతున్న అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నప్పటికీ ఇదే సాంకేతికతను అందిపుచ్చుకుని కొందరు వెర్రి తలలు వేస్తున్న తీరు విస్మయం కలిగిస్తోంది.రెండు దశాబ్దాల కిందట అవతలి వ్యక్తి పలుకులను వినిపించే ఫోన్ ఓ అద్భుతం. ఇప్పుడు అదే ఫోన్ ఎన్నో మహాద్భుతాలకు వేదికవుతోంది. ఫొటో క్లిక్ మనిపించి సుదూర ప్రాంతాలకు సైతం పోస్ట్ చేయగలిగే పరిజ్ఞానం వాట్సాప్. అయితే ఇదే వాట్సాప్ అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా

## బీఆర్ఎస్ పదేండ్ల శ్రమను.. కాంగ్రెస్ 8 నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారు: హరీశ్ రావు

**హైదరాబాద్:** బడ్జెట్ ప్రసంగం ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా? ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్‌డీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్‌లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని బడ్జెట్‌లో చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విధానాల రూపకల్పన కంటే బీఆర్ఎస్‌ను తిట్టడంపైనే ఎక్కువ దృష్టిపెట్టారన్నారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పుడు రూ.10 వేల కోట్ల విలువ చేసే భూములు అమ్మి నిధులు సమీకరిస్తున్నారుని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధ్యంకాని తరహాలో ఆదాయం ఎక్కువ చూపించారని, తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపించారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తున్నది. ఆలస్యం అయిందని రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తున్నారు.

# కూల్ డ్రింక్ తాగేందుకు ప్లాస్టిక్ స్ట్రా వినియోగిస్తున్నారా?

కొబ్బరి నీళ్లు, జ్యూస్, శీతల పానీయాలు.. ఏదైనా సరే స్ట్రాతో తాగితే ఈ మజానే వేరు. కోవిడ్ తర్వాత చాలా మంది బయటకు రెస్టారెంట్లకు వెళ్లి ఏదైనా తాగవల్సి వస్తే..తప్పనిసరిగా స్ట్రా ద్వారా తాగుతున్నారు. మీరు అవలంబిస్తున్న ఈ పద్ధతి అస్సలు ఆరోగ్యానికి మంచిదేనా? అనే విషయం ఎప్పుడైనా ఆలోచించారా? ప్రతిరోజూ ఈ విధంగా స్ట్రా ఉపయోగించడం వల్ల మీకు తెలియకుండానే మీ శరీరానికి హాని కలుగుతోందంటున్నారు ఆరోగ్య నిపుణులు. స్ట్రా ద్వారా పానియాలు తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు పెరుగుతాయి. నిజానికి స్ట్రా ద్వారా తాగినప్పుడు, కడుపులోని అదనపు గాలి వెళ్లిపోతుంది. ఫలితంగా గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారికి గ్యాస్ట్రిక్ సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. జీర్ణ సమస్యలు కూడా రావచ్చు. స్ట్రా ఉపయోగించడం వల్ల, దాని ప్రభావం చర్మంపై కూడా పడుతుంది. నోటి కండరాలు త్రాగిన ప్రతిసారీ అదనపు ఒత్తిడికి లోనవుతాయి. ఈ ఒత్తిడి క్రమం తప్పకుండా కొనసాగితే ముఖంపై ముడతలు ఏర్పడతాయి. మీ వయస్సు ఎంతైనా.. చిన్న తనంలోనే పెద్దవారిగా కనిపిస్తారు.కంటైనర్ నోటితో తాగడం వల్ల ప్రతి సిప్‌తో దంతాలు, నోటిలో ఉండే బ్యాక్టీరియా పెరగకుండా ఎప్పటికప్పుడు శుభ్రం అవుతుంది. అదే.. స్ట్రా ద్వారా తీపి లేదా శీతల పానీయాలను క్రమం తప్పకుండా తీసుకోవడం నోటి కుహరంపై ప్రభావం చూపుతుంది. దంతాలు, నోటి లోపల కొన్ని ప్రదేశాలలో చక్కెర పేరుకుపోవడం వల్ల కొంత కాలం తర్వాత దంత క్షయం సంభవించవచ్చు.నేటి కాలంలో పేపర్ స్ట్రాలు చాలా తక్కువ ఉపయోగిస్తున్నారు. చాలా చోట్ల ప్లాస్టిక్ స్ట్రాలనే వాడుతారు. తత్ఫలితంగా వీటి ద్వారా పానియాలు సేవించేటప్పుడు ప్లాస్టిక్‌లోని సూక్ష్మ కణాలు పానీయంలో కలిసే ప్రమాదం ఉంది. ఇది చాలా ప్రమాదకరమైనది. ప్లాస్టిక్‌లోని అతి చిన్న కణాలు శరీరంలోకి ప్రవేశించి..



అక్కడి నుంచి కడుపులోకి ప్రవేశించి ప్రతిరోజూ కొద్దికొద్దిగా రక్తంలో కలిసిపోతాయి. భవిష్యత్తులో ఇది ఏదైనా తీవ్రమైన వ్యాధికి కారణం కావచ్చు. ఈ కారణంగానే నీటిని నిల్వ చేయడానికి ప్లాస్టిక్ బాటిళ్ల వాడకాన్ని తగ్గించాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.

# తిన్న వెంటనే కడుపు ఉబ్బరమా?



కడుపులో గ్యాస్ సర్వసాధారణమైన సమస్య. మనలో చాలా మంది ఏదో ఒక సమయంలో ఈ సమస్యతో బాధపడే ఉంటారు. తీసుకునే ఆహారం, జీవన విధానంలో మార్పుల కారణంగా గ్యాస్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఆహారం తీసుకున్న వెంటనే కడుపు ఉబ్బరంగా మారడం, విపరీతమైన కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. అయితే ఈ సమస్య నుంచి బయటపడాలంటే కొన్ని రకాల నేచురల్ టిప్స్ పాటించాలని నిపుణులు చెబుతున్నారు. అవేంటంటే.. తీసుకునే ఆహార విధానంలో కొన్ని రకాల మార్పులు చేసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం సమస్యకు చెక్ పెట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత గజిబిజీ జీవితంలో తినడానికి కూడా సమయం ఉండడం లేదు. దీంతో చాలా మంది ఏదో తిన్నామా అంటే తిన్నం అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఆదరబాదరగా భోజనం చేస్తున్నారు. అయితే గ్యాస్ సమస్యకు ఇది కూడా ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. ఆహారాన్ని నిదానంగా తినడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యంగా వీలైనంత వరకు ఎక్కువగా నమలండి. దీంతో ఆహారం భాగా జీర్ణమై గ్యాస్ ఏర్పడే సమస్య తగ్గుతుంది. కడుపు ఉబ్బరం సమస్యకు కారం ఎక్కువగా తీసుకోవడం కూడా ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా స్పైసీ, వేయించిన ఆహారాలు తీసుకోవడం వల్ల అపానవాయువుకు కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఈ సమస్యతో బాధపడుతుంటే తేలికపాటి, త్వరగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలి. మరీ ముఖ్యంగా ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఫుడ్‌ను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎక్కువగా సలాడ్స్, పండ్లు, ఆకుపచ్చ కూరలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇక కడుపు సంబంధిత సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే నీటిని తీసుకునే విధానంలో కూడా మార్పులు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తిన్న వెంటనే ఎట్టి పరిస్థితుల్లో నీరు తాగకూడదు. తినడానికి అరగంట ముందు లేదా భోజనం చేసిన గంట తర్వాతే నీటిని తీసుకోవడం అలవాటుగా మార్చుకోవాలి. దీనివల్ల కడుపుబ్బరం సమస్య తగ్గుతుంది. ఇక కడుపులో గ్యాస్ సమస్యతో బాధపడుతుంటే భోజనం చేసిన తర్వాత గోరువెచ్చని నీటిలో ఇంగువ పొడి కలుపుకొని తీసుకోవాలి. ఇలా చేసినా సమస్య నుంచి బయటపడొచ్చు.

# ఆహారాన్ని చేతితో తినడం వల్ల ప్రయోజనాలు!



ఒకప్పుడు అందరూ ఒక చోట కూర్చొని కబుర్లు చెప్పుకుంటూ తినేవాళ్ళు. కానీ, ఇప్పుడు ఆ రోజులు పోయాయి ఎవరి లైఫ్ లో వారు చాలా బిజీగా ఉంటున్నారు.తినే పద్ధతి, అలవాట్లు కూడా పూర్తిగా మారిపోయాయి. పాత కాలంలో కింద కూర్చొని భోజనం చేసేవారు. ఇప్పుడు ఎలా పడితే అలా తింటున్నారు. ఈ మధ్య చేతితో కంటే స్పూన్లతో తినడమే ఎక్కువైపోతోంది. కానీ, చేతితో తింటేనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ చూద్దాం.. చేతి వేళ్లతో తినడం వల్ల జీర్ణ క్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. చేతులతో తినడం వల్ల గ్యాస్ వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. చేతులతో తింటే ఎంత మేరకు తింటున్నారో తెలుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు చేతులతో తినడం మంచిది. మీరు తీసుకునే ఆహారం రుచి కూడా అర్థమవుతుంది. అలాగే ఇమ్యూనిటి కూడా పెరుగుతుంది. చేతితో తినడం వల్ల బ్లడ్ లో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అలాగే చర్మ సమస్యలు, నోటి సమస్యలతో బాధ పడే వారు కూడా చేతులతో తినడమే మంచిది. ఇది హానికరమైన ఇన్ ఫెక్షన్ల నుంచి మిమల్ని కాపాడుతుంది.

# కొలెస్ట్రాల్ తక్కువైనా ప్రమాదమేనట..



కొవ్వు పదార్థాలు తింటే లావు అవుతారని చాలా మంది అనుకుంటారు. కొవ్వు తినడం వల్ల మధుమేహం, ఊబకాయం, గుండె సమస్యలు వంటి ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని చాలా మంది నమ్ముతారు.అయితే ఈ విధమైన ఆలోచన మంచిదేగానీ.. ఇందులో సగం మాత్రమే వాస్తవం ఉంది. నిజానికి, కొవ్వు హానికరం కాదు. ఇందులో సంతృప్త కొవ్వు, ట్రాన్స్ ఫ్యాట్స్ తీసుకుంటే మాత్రం శారీరక సమస్యలు తలెత్తుతాయి. ఫలితంగా కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇవి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. మోనోశాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు కూడా ఆహారంలో ఉంటాయి. కరిగే కొవ్వులు, విటమిన్లు %ూ, ఇ, జు, ఖ% మొదలైన వాటిలో ఇవి కనిపిస్తాయి. ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. అవి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. ఆరోగ్యంగా ఉండటానికి శరీరానికి ఈ ఆరోగ్యకరమైన కొవ్వులు అవసరం. శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వుల లోపం తలెత్తితే.. శరీరంలో వివిధ సమస్యలు తలెత్తుతాయి. కానీ శరీరాన్ని ఆరోగ్యంగా, చురుకుగా ఉంచడానికి మంచి కొవ్వు చాలా అవసరం.శరీరంలో కొవ్వు లోపం ఉన్నప్పుడు చర్మం, జుట్టు సమస్యలు వస్తాయి. చర్మం దురద, దద్దుర్లు సమస్య పెరుగుతుంది. మరోవైపు జుట్టు రాలడం పెరుగుతుంది. జుట్టు సమస్యలు పెరుగుతున్నాయి. విటమిన్ బి12, విటమిన్ డి, సెలీనియం వంటి పోషకాలు.. హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడతాయి. శరీరంలో కొవ్వు లోపం అంటే ఈ విటమిన్లు కూడా శరీరంలో లేవని అర్థం చేసుకోవాలి. అంటే కొవ్వుకు డిమాండ్ ఉన్నప్పుడు, శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కొవ్వు లోపం అంటే శరీరంలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్ల లోపం ఉన్నట్లు అర్థం. ఇది శరీరంలో అలసట, బలహీనతను కలిగిస్తుంది. కొవ్వు కూడా పని చేయడానికి శక్తిని అందిస్తుంది. కొవ్వుకు డిమాండ్ ఏర్పడినప్పుడురోగనిరోధక వ్యవస్థ కూడా బలహీనపడుతుంది. కొవ్వు లోపాన్ని భర్తీ చేయడానికి గింజలు, కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, చికెన్, చేపలు, గుడ్లు తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వు స్థాయిలను పెంచుతాయి.

# పాత బట్టలు దాచుకోవడం ఓ రోగమే..



చిరిగిన డ్రెస్సు.. తెగిపోయిన చెప్పులు.. డేట్ అయిపోయిన వార్తా పత్రికలు.. ఫ్యూచర్‌లో పనికిరాని పుస్తకాలు.. ఇలా పాత వస్తువులను వదులుకునేందుకు బాధపడిపోతుంటారు చాలా మంది. ఒత్తిడి చేస్తే ఆందోళన, గుండెదడ, ఒళ్లంతా చెమటలు పట్టడం, ఊపిరి ఆడకపోవడం, కడుపులో సమస్య, నొప్పి వెంటాడతుంటాయి. ఈ పరిస్థితినే 'హెూర్డింగ్ డిజార్టర్' అని పిలుస్తుండగా.. ప్రపంచంలో ఆరు శాతం మంది ఈ రుగ్మతతో బాధపడుతున్నారని తెలిపింది ఓసీడీ ఫౌండేషన్. వృద్ధుల్లో ఎక్కవుగా ఈ లక్షణాలు కనిపించినప్పటికీ.. 11 నుంచి 15ఏళ్లలో చిన్నపిల్లల్లోనూ డెవలప్ అయ్యే ప్రమాదం ఉంది. ఇంతకీ హెూర్డింగ్ డిజార్డర్ అంటే ఏంటి? ఎందుకు కలుగుతుంది? ఎలా నిర్ధారించాలి? ఏ విధంగా నివారించాలి? తెలుసుకుందాం. హెూర్డింగ్ డిజార్డర్ అనేది ఒక మానసిక రుగ్మత అని మెంటల్ డిజార్డర్స్ డయాగ్నోస్టిక్ అండ్ స్టాటిస్టికల్ మాన్యువల్ ఫిఫ్త్ ఎడిషన్ పేర్కొంది. అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్‌గా పరిగణిస్తుంది. ఆర్థికంగా విలువైనవి కాకపోయినా వస్తువులను విడిచిపెట్టాల్సి వచ్చినప్పుడు లేదా వదులుకునేందుకు ప్రయత్నించినప్పుడు తీవ్రమైన ఒత్తిడి కలుగుతుంది. చెత్తలో పడేస్తే తర్వాత ఏమైపోతుందనే ఆలోచన వెంటాడుతుంది. ఇతరులకు ఇస్తే సరిగ్గా ట్రీట్ చేస్తారో లేదోననే బాధ కలుగుతుంది. దీనివల్ల వాటిని పడేసేందుకు మనసొప్పకపోవడం తో.. ఈ విషయంలో తల్లిదండ్రులు, తోబుట్టువులు, భాగస్వాములతో గొడవలు జరుగుతాయి. వారితో బంధంపై ఎఫెక్ట్ పడుతుందని చెప్తున్నారు నిపుణులు. 1. జన్యుశాస్త్రం: ఆందోళన లేదా ఇతన మానసిక అనారోగ్యాలు ఇప్పటికే ఫ్యామిలీ హిస్టరీలో ఉన్నట్లయితే అలాంటి కుటుంబంలో వ్యక్తుల్లో హెూర్డింగ్ డిజార్డర్ వచ్చే అవకాశం అధికం. కాగా యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ వెటరన్స్ అఫైర్స్ ప్రచురించిన అధ్యయనం ప్రకారం.. జన్యుపరమైన కారణాల వల్ల ఈ డిజార్డర్‌లో 50 శాతం వ్యత్యాసాలున్నాయి. 2. బాధాకరమైన సంఘటనలు: చిన్ననాటి గాయాలు, అనుభవించిన బాధలు, ఓసీడీ, భయాలు ఇందుకు దారితీస్తాయి. చాలా మంది జీవితాల్లో తట్టుకోలేని పరిస్థితులు ఎదురవుతాయి. ముఖ్యంగా విడాకులు లేదా భాగస్వామి చనిపోవడం వంటి ఒత్తిడితో కూడిన పరిస్థితులు ఇలాంటి రుగ్మతకు దారితీస్తాయి. 3.ఆత్మగౌరవం తగ్గిపోవడం: అహం, ఆత్మ గౌరవం లేకపోవడం హెూర్డింగ్ డిజార్డర్‌కు కారణమవుతున్నాయి. న్యూరోసైకియాట్రిక్ డిసీజ్ అండ్ ట్రీట్మెంట్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం ఈ వ్యాధితో బాధపడుతున్న రోగులు తక్కువ మెమొరీ పవర్ కలిగి ఉన్నామని అనుకుంటారు. తాము గుర్తుంచుకున్న విషయాలపై నమ్మకం ఉండదు. పైగా భవిష్యత్తులో ఎదురయ్యే పరిణామాల గురించి అతిగా అంచనావేస్తారు.

# మేడ్చల్ మున్సిపల్ ఎస్‌సీ సెల్ అధ్యక్షుడిగా దండు శ్రీకాంత్....

(మేడ్చల్ /శుభ తెలంగాణ )

మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సీ సెల్ అధ్యక్షుడిగా దండు శ్రీకాంత్ నియమితులు అయ్యారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్ సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ శనివారం తన కార్యాలయంలో నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజక వర్గ ఏ బ్లాక్ ఎస్ సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్,గ్యార శంకర్,పత్తి శంకర్,లవంగు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# తాము సురక్షితం అనే భావన విశ్వాసాన్ని ప్రజలకు మరింత పెంపొందించాలి

**రామగుండం :** డయాల్ 100,112 కాల్ వచ్చిన వెంటనే స్పందించి తొందరగా సంఘటన స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుంది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోని డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందితో డయాల్ 100,112 కాల్స్ పై స్పందన వారి పనితీరు పై జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించడం జరిగింది. సందర్భంగా సిపి మాట్లాడుతూ. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించా లని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24లీ7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబా టులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసేబుల్ పోలిసింగ్, ప్రోఆక్టివ్ పోలీసింగ్ ఉండాలి. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది స్కూల్స్, కాలేజీలు, బస్టాండ్ మరియు రద్దీ ప్రాంతాల్లో, విసబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ నిర్వహించాలి. సమస్యాత్మక, లా అండ్ ఆర్డర్ సమస్యలు తలేత్తే, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాలను ఎస్ హెచ్ ఓ లు సందర్శించాలి. శాంతి భద్రతల పరిరక్షణ మరియు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో డయాల్ 100, 112 టోల్ ఫ్రీ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వర చర్యలుతీసుకోవాలన్నారు. పోలీసు సిబ్బందిపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా సత్వర స్పందన, అత్యున్నత ప్రమాణాలను పాటించా లని సూచించారు. డయాల్ 100,112 హెల్ప్ లైన్ ద్వారా వచ్చిన కాల్స్ పై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది అని ఆపదలో ఉన్న బాధితులు పోలీసుల సహాయం కోసం డయల్ 100 కి ఫోన్ చేస్తారని ప్రతి పోలీసులు గుర్తించాలి. డయాల్ 100,112 వచ్చే ఫోన్ కాల్ విషయంలో ఎస్ఐ, సీఐ ఏసీపీ ల పర్యవేక్షించాలన్నారు.




డయల్ 100 కాల్స్ పై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని బాధితులకు అందించిన సహాయాలను సైతం రికార్డు చేయడం జరుగుతుందన్నారు. సిబ్బందికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు ప్రధాన పాత్ర పోషిస్తూ, సిబ్బందితో కలిసి పట్టణంలలో, గ్రామాలలో డయాల్ 100, 112లపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ డయాల్ 100 కి కాల్ చేస్తే తాము సురక్షితంగా ఉన్నట్లు అనే భావన ప్రజలలో మరింత పెంపొందించాల న్నారు. పోలీస్ శాఖ పై ప్రజలకున్న విశ్వాసాన్ని మరింత పెంచుతూ ప్రజలకు పోలీసులు అందుబాటులో ఉండాలన్నా రు. డయాల్ 100 కాల్ వచ్చిన తర్వాత పోలీసులు బాధితులను చేరుకునే రెస్పాన్స్ సమయాన్ని తగ్గించాలని, తొందరగా సంఘటన స్థలాన్ని చేరుకుంటే పోలీసులపై ప్రజల్లో మరింత నమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జూ మీటింగ్ లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి డీసీపీ భాస్కర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీ, సీఐ, ఎస్ఐ లు బ్లూకోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది, ఇన్స్పెక్టర్ సిసి అర్బీ బుద్దె స్వామి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆర్ఐ లు దామోదర్, మధు లు, ఎస్ఐ లు, పాల్గొన్నారు.

# బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చినా.. తెలంగాణపై అదే వివక్షా?

**హైదరాబాద్:** తెలంగాణపై ప్రధాని మోదీ మొదటి నుంచే మనసులో ద్వేషం నింపుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. 'సాబ్ కా సాత్.. సబ్ కా వికాస్' అంటూనే అందులో తెలంగాణను మాత్రం దూరం పెడుతున్నారన్నారని విమర్శించారు. తెలంగాణకు నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ ఆయన పట్టించుకోలేదని చెప్పారు. ఇతర రాష్ట్రాలపై మాత్రం ఎనలేని ప్రేమ చూపుతున్నారని దుయ్యబట్టారు. మొన్నటి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు చేసిన అన్యాయం అంత ఇంత కాదని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో కోసం నిధులు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరినప్పటికీ పెడచెవిన పెట్టారని మండిపడ్డారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లోనూ మళ్లీ హైదరాబాద్ మెట్రోకు మొండి చెయ్యే చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ మోదీ తన తెలంగాణ వ్యతిరేకత ఎన్నోసార్లు బయటపెట్టుకున్నారని చెప్పారు. అదే ద్వేషాన్ని మన రాష్ట్ర అభివృద్ధికి నిధులు ఇచ్చే విషయంలోనూ చూపిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఎన్డీయే అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో గెలిచే పార్టీ ఎంపీలు ఉంటే మన రాష్ట్రం అభివృద్ధి అవుతుందని



భావించిన తెలంగాణ ప్రజలు ఈ సారి బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఏం ప్రయోజనం అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కన్నా కూడా మనకు నిధుల్లో కోతలు పెట్టారన్నారు. మరి తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బీజేపీకి 8 సీట్లు ఇచ్చింది రాష్ట్రంపై ఇలా వివక్షను మరింత చూపేందుకేనా అని ప్రశ్నించారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ మెట్రోకు ఎన్నోసార్లు నిధులు కావాలని అడిగితే పట్టించుకోలేదని గుర్తుచేశారు.

ఇదే కేంద్రం హైదరాబాద్ మెట్రోను విస్మరిస్తూ మిగతా రాష్ట్రాల్లో మెట్రో ప్రాజెక్టులకు మాత్రం భారీగా నిధులు కేటాయిస్తుందని లెక్కలతో సహా కేటీఆర్ వివరించారు.

ఉత్తర ప్రదేశ్ (4 ప్రాజెక్టులు)- రూ.5,134.99 కోట్లు,
మహారాష్ట్ర (3 ప్రాజెక్టులు)- రూ.4,109 కోట్లు
గుజరాత్ (3 ప్రాజెక్టులు)- రూ.3,777.85 కోట్లు
ఢిల్లీ (2 ప్రాజెక్టులు) -రూ.3,520.52 కోట్లు
కర్ణాటక-రూ.1880.14 కోట్లు
మధ్యప్రదేశ్ (2 ప్రాజెక్టులు)- రూ.1,638.02 కోట్లు
బీహార్- రూ.1,400.75 కోట్లు
తమిళనాడు- రూ.713 కోట్లు
కేరళ (2 ప్రాజెక్టులు)- రూ.146.74 కోట్లు
ఢిల్లీ-ఘజియాబాద్ రాపిడ్ రైల్ ప్రాజెక్టుకు- రూ.1,106.65 కోట్లు ఇచ్చిందని వెల్లడించారు.

గత పదేండ్లలో దేశంలోని 20 మెట్రో ప్రాజెక్టుల కోసం మోదీ ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు భారీగానే నిధులు కేటాయించింది. కానీ తెలంగాణకు మాత్రం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదన్నారు. హైదరాబాద్ మెట్రో విషయంలో జరిగిన అన్యాయాన్ని మోదీకి వివరించి రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిధులు తేవాలని డిమాండ్ చేశారు.

# భద్రాచలం మళ్లీ గోదావరి ఉధృతి.. కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక

**భద్రాచలం:** భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతున్నది. రాష్ట్రంతో పాటుగా ఎగువనుంచి వరద నీరు వస్తుండటంతో నీటి ప్రవాహం అంతకంతకూ అధికమవుతున్నది. శుక్రవారం రాత్రి వరకు తగ్గుముఖం పట్టిన నీటి మట్టం, శనివారం తెల్లారే సరికి ఒక్కసారిగా పెరిగింది. ప్రస్తుతం భద్రాచలం వద్ద 51.3 అడుగుల వద్ద గోదావరి ప్రవహిస్తున్నది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద వల్ల భద్రాచలం వద్ద ఇంకా నీటిమట్టం పెరుగుతుందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు వెల్లడించారు. నీటిమట్టం 53 అడుగుల వరకు పెరగవచ్చని తెలిపారు. అప్రమత్తమైన అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. ముందస్తు హెచ్చరికలను జారీ చేస్తూ, లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కాగా, గోదవారి ఉధృతితో దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదావరి నీటిమట్టం 25 అడుగులు దాటింది. దీంతో భద్రాచలం, దుమ్ముగూడెం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారు. భద్రాచలంలోని ఏఎంసీ కాలనీ శివారులో ఇండ్లలోకి వరద నీరు చేరింది.



## వ్యవసాయంపై ఒక్క మంత్రికీ అవగాహన లేదు: మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**హైదరాబాద్:** వ్యవసాయంపై ఒక్క మంత్రికి కూడా అవగాహన లేదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఆంధ్రా బాసుల మోచేతి నీళ్లు తాగిన వీళ్లకు తెలంగాణ గురించి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కృష్ణా, గోదావరి నదులు ఆంధ్రా కోసమే పుట్టినట్లు గతంలో పాలకులు వ్యవహరించా రన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. నీళ్లు ఎలా లిఫ్ట్ చేయాలో తెలిసే కేసీఆర్ కన్నెపల్లి వద్ద పంప్ హౌస్ నిర్మించారన్నారు. మేడిగడ్డకు ఏదో జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పుడు మేడిగడ్డ వద్ద 10 లక్షల క్యూసెక్కుల నీళు వృథాగా పోతున్నాయని చెప్పారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, సింగూరు ప్రాజెక్టులు నీళ్లు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. కోదాడ, సూర్యపేట నియోజకవర్గాల్లో రైతులు నీళ్ల కోసం ఎదురుచూస్తున్నారని వెల్లడించారు. ఎన్‌డీఎస్ఏ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సాకులు చెబుతున్నదని విమర్శించారు. ప్రభుత్వానికి నీళ్లు ఇచ్చే ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంపై నాటకాలు ఆడుతున్నాయన్నారు. ఎన్‌డీఎస్ఏ హైదరాబాద్ రాకుండా ఢిల్లీ నుంచే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లు రిపోర్ట్ ఇచ్చిందని విమర్శించారు.

## దుర్గం చెరువులో దూకి సాఫ్ట్ వేర్ ఉద్యోగి

**హైదరాబాద్ :** మాదాపూర్ నాలెడ్జ్ సిటీ లోని ఓ సాఫ్ట్ కంపెనీ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న ముషీరాబాద్ కు చెందిన బాలాజీ(25) దుర్గం చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. రోజూ మాదిరిగానే ఈ నెల 24 న ఉదయం ఆఫీస్ కు వచ్చిన బాలాజీ, అర్ధ రాత్రి అయిన బాలాజీ ఇంటికి చేరుకోకపోవడం తో కుటుంబ సభ్యులు ఆందోళన కు గురైయారు. ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ రావడం,స్నేహితులను విచారించిన బాలాజీ ఆచూకీ లభించకపోవడం తో 25వ తేదిన రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు మిస్సింగ్ కంప్లయింట్ ఇచ్చారు. పోలీసులు ఐటీ కంపెనీ లో విచారించగా 24వ తేది రాత్రి 8:30 గంటలకు బయటికి వెళ్లినట్లు గుర్తించారు. సీసీ కెమెరాల్లో మాదాపూర్ దుర్గం చెరువు కేబుల్ మీదుగా కిందికి దిగినట్లు గుర్తించారు. దుర్గం చెరువులో గాలిస్తుండగా బాలాజీ మృతదేహం లభ్యం అయింది. మెడలో ఉన్న ఐడీ కార్డు ఆధారంగా బాలాజీ గాగుర్తించారు.కొంతకాలంగా ఓ యువతిని ప్రేమిస్తున్న బాలాజీ, యువతి పెళ్లి కోసం వొత్తిడి చెయ్యగా ప్రేమ విషయం ఇంట్లో కుటుంబ సభ్యులకు చెప్పలేక ఆత్మహత్యచేసుకున్నట్లు నిర్ధారించారు. ప్రేమ వ్యవహారమే బాలాజీఆత్మ హత్యకు కారణంగా పోలీసుల ప్రాథమిక అంచనా. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ నగర్ పీ.హెచ్.సీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఆసుపత్రి లోని అన్ని విభాగాల పరిశీలన...

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ పీ.హెచ్.సీ ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ నెలలో ఎన్ని డెలివరీల లక్ష్యం ఉందని, ఇప్పటిదాకా ఎన్ని చేశారని డాక్టర్ కృష్ణవేణి ని అడుగగా, మొత్తం 34 లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 24 పూర్తి చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఇక్కడ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బండి సంజయ్..

**కరీంనగర్ :** ఆదాయానికి వ్యయానికి పొంతన లేని రాష్ట్ర బడ్జెట్.6 గ్యారంటీలైన మహిళలకు 2 వేల 500, నిరుద్యోగులకు 4 వేల భ్రుతి, 4 వేల ఆసరా పెన్షన్, తులం బంగారం ఊసేది? 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డులకు పైసలు నో బడ్జెట్. కాంగ్రెస్ 420 హామీలకు బడ్జెట్ లో నిధులెందుకు ప్రతిపాదించలేదు. రుణమాఫీకి 35 వేల కోట్ల రూపాయల అవసరమని మీరే చెప్పారు. బడ్జెట్ లో 15 వేల కోట్లే కేటాయిస్తారా? రైతు భరోసాపై క్లారిటీ లేదు. ఇప్పటికే ఏడాది రైతు భరోసా సొమ్ము నష్టపోయిన రైతులకు న్యాయం చేయరా? రాష్ట్రంలో 14 మంది నేతన్నలు ఆకలి మరణాలు జరిగినా పట్టించుకోరా? ఆటోడ్రైవర్లకు 12 వేల రూపాయల ఆర్దిక సాయం ఇస్తారా..ఇవ్వరా? 12 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి 60 వేల ఉద్యోగాలిస్తున్నట్లు చెప్పడం పెద్ద జోక్. కోటి మంది మహిళలను కోటీశ్వరులనేది బోగస్. నిధులే కేటాయించకుండా కోటీశ్వరులను ఎట్లా చేస్తారు? లక్ష ఎకరాల్లో పామాయిల్ చెట్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ నిధుల్లో కేంద్ర వాటా ఉందా? లేదా? విద్యకు 7 శాతం, ఆరోగ్య రంగానికి 4 శాతంలోపు కేటాయింపులు చేయడం సిగ్గు చేటు. 52 శాతం బీసీ జనాభా సంక్షేమానికి 3.5 శాతం 9 వేల 200 కోట్లు, నిధులే ప్రతిపాదిస్తారా? దళిత సంక్షేమంలో భారీ కోత విధించి దళితులకు అన్యాయం చేశారు. గతేడాది కంటే ఈసారి ఎక్సైజ్ ద్వారా 6 వేల కోట్ల అదనపు ఆదాయంతో కేసీఆర్ కు ఇష్టమైన మద్యాన్ని ఏరులై పారించాలనుకుంటున్నారు. కేంద్ర నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడంతో వేల కోట్ల నిధులు మురిగిపోయింది నిజం కాదా? కేంద్రం నిధులిస్తున్న పథకాలకు ప్రధానమంత్రి ఫొటో పెట్టి తీరాల్సిందే..లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదు.

## డిజిపి జితేందర్ వీడియో కాన్ఫరెన్స్..

**హైదరాబాద్ :** తెలంగాణ డిజిపి డాక్టర్ జితేందర్ అన్ని జిల్లాల ఎస్పీలతో డయల్ 100 గురుంచి ఆన్లైన్ ద్వారా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. డయల్ 100 సర్వీసెస్..బ్లూ కోల్ట్స్, పెట్రోకార్స్ గురించి..మరియు ప్రజలు వినియోగం,తద్వారా ప్రజలకు అందుబాటులో ఉండటం,త్వరితగతిలో ప్రజలకు న్యాయం చేయగలగటం గురించి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, పీసీఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రెండు రోజులు వైన్ షాపులు బంద్



**హైదరాబాద్ :** బోనాల వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి.అత్యంత వైభవంగా జరుపుకుంటున్న బోనాల పండుగ నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు, అవకత వకలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు మద్యం దుకాణాలు మూసి వేయాలని నిర్ణయించారు.మహంకాళీ బోనాల పండు గను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా.. నాన్ ప్రొప్రయిటరీ క్లబ్ లు, స్టార్ హోటళ్లు, రెస్టారెంట్ లతో సహా అన్ని వైన్స్ షాపు లు మూసివేయనున్నట్లు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చెప్పారు

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110